ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
www.andhrajyothy.com
నిర్మల్
శుక్రవారం 11 ఆగస్టు 2017




బ్యాంకులకు వరుస సెలవులు

- శనివారం నుంచి నాలుగు రోజుల పాటు బ్యాంకులకు సెలవులు
- గురువారం నాడు బ్యాంకుల వద్ద పెరిగిన రద్దీ

9



20



బాసర దేవాలయంలో వర్గపోరు..!

- పండితులు, ఉద్యోగుల్లో వర్గాలు
- రచ్చకీడుస్తున్న ఆలయ వ్యవహారాలు
- మంటగలుస్తున్న ఆలయ ప్రతిష్ఠ
- గ్రూపులకు రాజకీయ అండదండలు
- ముందస్తుగా హైకోర్టుకు వెళ్లిన అధికారులు

8

బాసర దేవస్థానం వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతోంది. సాక్షాత్తూ దేవాదాయ శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో గల ఈ ఆలయం నిత్యం ఏదో ఒక వివాదంతో వార్తల్లోకెక్కుతోంది. ఇందుకు దేవస్థానంలో పండితులు, ఉద్యోగుల మధ్య ఉన్న వర్గపోరే కారణమని తెలుస్తోంది. ఇటీవలే పండితులు అమ్మవారికి ఆలస్యంగా నైవేద్యం సమర్పించడం మరిచిపోక ముందే ప్రైవేటుగా అక్షర శ్రీకార పూజలు నిర్వహించిన ఘటనతో వర్గపోరు తారాస్థాయికి చేరింది.

-బాసర

8



జిల్లాలోనే ‘పునరుజ్జీవం’

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథకానికి సంబంధించిన ఆలోచన నిర్మల్‌లోనే జీవం పోసుకుందని, 1996లో తాను ప్రాజెక్టును సందర్శించినప్పుడు ఆంధ్ర పాలకులు ప్రాజెక్టుకు చేసిన అన్యాయాన్ని కళ్లారా చూసి చలించి పోయాయని ముఖ్యమంత్రి కేసీఆర్ వెల్లడించారు. గురువారం పోచంపాడ్‌లో ప్రాజెక్టు పునరుజ్జీవ పథకానికి భూమి పూజ చేసిన అనంతరం జరిగిన బహిరంగ సభలో అప్పటి ఆంధ్ర పాలకులు తెలంగాణకు ముఖ్యంగా ఎస్సారెస్పీకి చేసిన అన్యాయాన్ని పూసగుచ్చినట్లు వివరించారు.

ఆంధ్రజ్యోతి, నిర్మల్

- ప్రాజెక్టు యోచన నిర్మల్‌లోనే జీవం పోసుకుంది...
- 1996లో ఎస్సారెస్పీని సందర్శించి బాధపడ్డాను
- అన్యాయంపై సత్యనారాయణ గౌడ్‌కు ఆనాడే చెప్పాను
- గోదావరిలో ఇక నిరంతరంగా నీరు
- బాసర వరకు లాంచీలు నడప వచ్చు....
- కాంగ్రెస్, టీడీపీలు తెలంగాణను ముంచాయి...
- జిల్లా సస్యశ్యామలమవుతుంది
- మహిళలకు వడ్డీ లేని రుణాలు పరిశీలిస్తా
- పోచంపాడ్ సభలో సీఎం స్వీయ అనుభవం

డబుల్‌బెడ్‌రూంలను పరిశీలించిన చైర్మన్

8



తెలంగాణ రాష్ట్ర డబుల్ బెడ్‌రూం సంస్థ చైర్మన్ భూమారెడ్డి గురువారం మండలంలోని ఎల్లపెల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూంలను ఆయన పరిశీలించారు.

ఏబీవీపీ బంద్ విజయవంతం

9

ఇంటర్వ్యూ I.N.T.E.R.V.I.E.W

మంచిర్యాల డిపోను లాభాల బాటలో నడిపిస్తాం

● రజనిక్రిష్ణ, మంచిర్యాల ఆర్టీసీ మేనేజర్



మందమర్రి : నూతనంగా ఏర్పాటైన మంచిర్యాల జిల్లాలోని ఆర్టీసీ డిపోను లాభాల బాటలో నడిపించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఆర్టీసీ డిపో మేనేజర్ రజనిక్రిష్ణ అన్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ ప్రతి ఒక్కరూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ మేరకు 'ఆంధ్రజ్యోతి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్ర : మంచిర్యాల జిల్లా పరిధిలో ఎన్ని ఆర్టీసీ బస్టాండ్‌లు ఉన్నాయి. బస్సులు ఏయే ప్రాంతాలకు వెళ్తుంటాయి?

అధికారి: జిల్లాలో 5 ఆర్టీసీ బస్టాండ్‌లు ఉన్నాయి. వాటిలో బెల్లంపల్లి, మందమర్రి, జన్నారం, లక్షెట్టిపేట, మంచిర్యాల, చెన్నూర్ ఉన్నాయి. ఈ బస్టాండ్‌ల నుంచి ఆయా ప్రాంతాలకు బస్సులు ప్రయాణికులను చేరవేస్తుంటాయి. మా డిపోలో 146 బస్సులు ప్రయాణికుల సౌకర్యార్థం పని చేస్తున్నాయి. దాదాపు అన్ని బస్సులు ఫిట్‌నెస్ కలిగి ఉన్నాయి.

ప్ర : ఆర్టీసీ సిబ్బంది ఎంత మంది ఉన్నారు? బస్టాండ్‌లలో సౌకర్యాల కల్పనకు తీసుకుంటున్న చర్యలు ఏంటీ?

అధికారి : ఆర్టీసీ డిపోలో 646 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో డ్రైవర్లు 241 కాగా, కండక్టర్లు 280 మంది ఉన్నారు. నిబంధనలను తప్పక పాటిస్తూ ప్రయాణికులను గమ్య స్థానాలకు చేరవేస్తున్నారు. అన్ని బస్టాండ్‌లలో తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. బస్టాండ్‌లలో క్యాంటీన్‌లు కూడా ఏర్పాటు చేశాం. ఆర్టీసీ డిపోల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను దృష్టిలో పెట్టుకొని ప్రయాణికులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలను కల్పించేందుకు యత్నిస్తున్నాం.

ప్ర : మంచిర్యాల డిపో లాభాల్లో ఉందా, నష్టాల్లో కొనసాగుతోందా?

అధికారి: నేను బాధ్యతలు చేపట్టిన అనంతరం డ్రైవర్లకు, కండక్టర్లకు సమావేశాలు నిర్వహించడంతో పాటు తగు సూచనలు చేస్తున్నా. డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర సిబ్బంది సహకారంతో ప్రస్తుతం డిపో లాభాల బాటలోనే నడుస్తోంది. ప్రస్తుతం 51 అద్దె బస్సులు ఉన్నాయి.. వీటికి నెలకు రూ. 46లక్షలు చెల్లిస్తున్నాం. మారుమూల గ్రామాలకు సైతం బస్సు సౌకర్యం కల్పిస్తూ ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం.

ప్ర : మంచిర్యాల బస్టాండ్‌ను ఎత్తివేస్తున్నారనే ప్రచారం జరుగుతుంది. ఇది వాస్తవమేనా?

అధికారి : జిల్లా కేంద్రంలోని పట్టణ నడిబొడ్డున ఆర్టీసీ బస్టాండ్ ఉంది. దీనికి అనుసంధానంగా పక్కనే డిపో కూడా ఉంది. డిపోను మాత్రం ఎత్తివేయాలని యోచనలో ఉన్నాం. ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు నడుచుకుంటాం.

'సమైక్య'ంగా..సగర్వంగా..

- మందమర్రిలో స్వయం సహాయక సంఘాల విజయగాథ
- మహిళాభివృద్ధికి కృషి చేస్తున్న పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ
- వరుస విజయాలతో అవార్డుల పంట

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో స్వయం సహాయక సంఘాలు విజయపథాన సాగుతున్నాయి. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుంటున్న మహిళలు, స్వయం సమృద్ధి సాధిస్తున్నారు. బ్యాంకు రుణాలను సకాలంలో చెల్లించడంలోనూ, సేవాకార్యక్రమాల్లోనూ, ప్రభుత్వ పథకాల ప్రచారంలోనూ ముందంజలో నిలిచి, అవార్డుల పంట పండిస్తున్నారు. - మందమర్రి



మొక్కలు నాటుతున్న మహిళా సభ్యులు (ఫైల్)

మందమర్రి పట్టణంలో 906 స్వయం సహాయక సంఘాలున్నాయి. టౌన్ మిషన్ కోఆర్డినేటర్(పీఆర్‌పీ), ఇద్దరు కమ్యూనిటీ ఆర్గనైజర్లు(సీఓలు), 38 మంది రీసోర్స్‌పర్సన్లు(ఆర్‌పీలు) ఈ గ్రూపులకు దిశానిర్దేశం చేస్తున్నారు. 32 వీధి వ్యాపారుల సంఘాలు, 41 వికలాంగుల సంఘాలను కూడా ఏర్పాటుచేశారు. వీటితో కలిపి 320 సంఘాలు అభివృద్ధి పథంలో సాగుతున్నాయి. ప్రతి గ్రూపులో పది నుంచి 15 మంది సభ్యులను చేర్పించి, వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. ముఖ్యంగా బ్యాంకురుణాలు ఇప్పించడం ద్వారా సభ్యుల స్వయం ఉపాధికి బాటలు వేస్తున్నారు. గతేడాది శ్రీనిధి పథకం కింద రూ. 9 కోట్ల 99 లక్షల రుణాలను ఆయా గ్రూపులకు ఇప్పించారు. ఈ ఆర్థిక సంవత్సరం మరో రూ.6 కోట్ల 30 లక్షల రుణాలు ఇప్పించాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు 36 గ్రూపులకు 2 కోట్లకు పైగా అందజేశారు. ప్రత్యేకంగా శ్రీనిధి పథకం కింద మరో కోటీ 50 లక్షల రుణాలను సభ్యులకు ఇప్పించారు. ప్రతి నెలా సమైక్య సంఘాల సమావేశాలు జరిగేలా, పురోగతి గురించి చర్చించేలా చర్యలు తీసుకుంటున్నారు. తీసుకున్న రుణాలకు సంబంధించిన వాయిదాలను క్రమపద్ధతిలో చెల్లించేలా చూస్తున్నారు.

● ఎన్నెన్నో వ్యాపారాలు...

రుణాలు పొందిన స్వయం సహాయక సంఘాల సభ్యులు టైలరింగ్, బ్యూటీషియన్, బట్టల దుకాణాలు, కిరణాషాపులు, కంగన్‌హాల్స్, బుక్‌స్టాల్స్ తదితర వ్యాపారాలు నిర్వహిస్తూ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. మందమర్రిలో రుణాలను సద్వినియోగం చేసుంటున్న సభ్యులే ఎక్కువగా ఉన్నారని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా శ్రీనిధి పథకం కింద ఆయా బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించడంలో మందమర్రి మహిళలు రికార్డు సృష్టించారు. గత రెండేళ్లలో రెండుసార్లు 'ఉత్తమ మహిళా పట్టణ సమాఖ్య' అవార్డును జిల్లా అధికారుల చేతులమీదుగా అందుకున్నారు. స్వయం ఉపాధి ద్వారా కుటుంబాలకు అండగా ఉంటూనే, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేస్తున్నారు.



కాలనీలో సమావేశాలు నిర్వహిస్తున్న సభ్యులు (ఫైల్)

ఇటీవల ప్రభుత్వం చేపట్టిన హరితహారం, స్వచ్ఛభారత్ కార్యక్రమాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులు చురుగ్గా పాల్గొన్నారు. పట్టణంలో పెద్దసంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. రహదారి మధ్యలో ఉన్న డివైడర్లపై స్వచ్ఛందంగా మొక్కలు నాటారు. మున్సిపాలిటీలో ఇంటింటా తిరుగుతూ మొక్కలను పంపిణీ చేస్తున్నారు. ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమాయోజనా సురక్ష పథకం కింద 5790 మందిని నమోదు చేయించారు. మహిళా ఆరోగ్య సమితి ద్వారా మహిళల ఆరోగ్యవిషయాలను నమోదు చేయించడం, అదేవిధంగా దివ్యాంగుల కోసం సదరమ్ క్యాంపులను ఏర్పాటు చేయించడంలో వీరి కృషి మరవలేనిది. ఎస్సీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్‌ల నుంచి రుణాలను ఏ విధంగా పొందాలో, వాటికి ఎలా దరఖాస్తు చేసుకోవాలో ఆయా వర్గాలకు వివరిస్తున్నారు. తమ పిల్లల ఉన్నత విద్య కోసంరుణాలను సద్వినియోగం చేసుకుంటూ వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తున్నారు. ఎవరైనా గ్రూపు సభ్యులు అనారోగ్యం బారినపడితే చికిత్సకోసం తలో చెయ్యి వేస్తూ మానవత్వం చాటుకుంటున్నారు. ఫలితంగా ఇక్కడి పీఆర్‌పీ, ఉమ్మడి జిల్లాలో నాలుగుసార్లు, కొత్త జిల్లాలో ఒకసారి అవార్డు అందుకున్నారు.

ఎప్పటికప్పుడు చైతన్యపరుస్తున్నాం : పీఆర్‌పీ శ్రీధర్



స్వయం సహాయక సంఘాల సభ్యులు తాము తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకునేలా చైతన్యపరుస్తున్నాం. ప్రతి నెలా కార్యాలయంలో సమావేశాలు, సమీక్షల ద్వారా వారి ఆర్థిక ప్రగతిని తెలుసుకుంటున్నాం. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించడంపై అవగాహన కల్పిస్తున్నాం. ఈ ఆర్థిక సంవత్సరం బ్యాంకుల నుంచి శ్రీనిధి పథకం కింద వ్యక్తిగత రుణాలు, స్వయం ఉపాధి రుణాలు ఇప్పించేందుకు బ్యాంకు అధికారులతో మాట్లాడుతున్నాం.

పొదుపుపై అవగాహన కల్పిస్తున్నాం :దేవేంద్ర, ఆర్‌పీ



పట్టణ మహిళా సమాఖ్య సభ్యులకు రుణాల సద్వినియోగం, పొదుపుపై అవగాహన కల్పిస్తున్నాం. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా తగిన చర్యలు తీసుకుంటున్నాం. కాలనీల్లో సభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేసి, వారి పనితీరుపై చర్చిస్తున్నాం. సభ్యుల పని తీరు బాగున్నందునే గ్రూపుల సంఖ్య పెరిగింది. ప్రభుత్వం ఇస్తున్న బ్యాంకు రుణాల ద్వారా ప్రతి కుటుంబం ఆర్థికంగా స్వయంసమృద్ధి సాధిస్తున్నది.

ఆధ్యాత్మికం

దివ్యత్వానికి ప్రతీక దీపం..

దండేపల్లి: ప్రకాశ, తేజోస్వరూపులైన దేవతలు దీప ప్రజ్వలన ద్వారా సంతోషిస్తారని ప్రతీతి. దీపకాంతులు దివ్యత్వానికి ప్రతీక కనుక ఆదివ్యత్వాన్ని పోందడానికి దీపం వెలిగించడం హిందూ సంప్రదాయంగా వస్తోంది. భగవంతుడు జ్యోతి స్వరూపుడు. అందులో దీపం లక్ష్మీ స్వరూపం. ప్రతి ఇంట్లో పూజా మందిరంలో, తులసికోట వద్ద ఉదయం, సంధ్యా సమయంలో దీపాలు వెలిగించాలి. ఉదయమైతే దీపం వెలిగించాక పసుపు, కుంకుమ, గంధం, వీలైతే ఓ పువ్వు సమర్పించాలి. ఆదే విశేష పూజలైతే నైవేద్యం కూడా సమర్పించాలి. దీపారాధన చేసి పూజ ప్రారంభించాలి. దీపం ఎక్కడైతే వెలుగుతూ ఉంటుందో అక్కడ దేవతలు కోలువై ఉంటారని పురాణాలు చెబుతున్నాయి. అందుకే ప్రతి ఆలయంలో అఖండ దీపం అనే దివ్య జ్యోతి నిరంతరం వెలుగుతూ ఉంటుంది. ఆలయాల్లో వ్రతాల్లో పెద్ద చెమ్మల్లో దీపాలను వెలిగిస్తారు. కాగా ఇళ్లలో ఒకే మాణిక్యంలో దీపాలను వెలిగించొచ్చు. దీపంలో రెండువత్తుల చొప్పున వేయాలి. ప్రజ్వలనకు ఆవు నెయ్యి, ఇతర ధాన్యాల నుంచి తీసిన నూనెలతో గానీ దీపారాధన చేయవచ్చు.

దీపం వెలిగింపుతో సర్వ శుభాలు...

- శివశ్రీ మల్కా ప్రత్యేగ్మాత(రవి) పురోహితులు ద్వారక



నిత్యం దీపారాధనతో సకల శుభ ఫలితాలు కలుగుతాయి. దీపాన్ని ఉత్తరం లేదా తూర్పు దిశగా ఉంచి వెలిగించాలి. వత్తి కూడా తూర్పు లేదా ఉత్తరం వైపుకు చూడాలి. ఆవు నెయ్యి నుంచి ఆముదం వరకు ఏదైన వినియోగించవచ్చు. ఆశౌచం, సూతకం, ఏర్పడ్డప్పుడూ ఆయా పరిమితి దినాల వరకే దీపం వెలిగించోద్దు. ఆ తర్వాత దీపం వెలిగించవచ్చు. దేవుడికి ప్రతి రోజు దీపం వెలిగించాల్సిందే. ఉపవాసం ఉంచకుండా నైవేద్యంపెట్టాల్సిందే.

Employee Voice

ఉద్యోగి వాయిస్

సర్వీస్ రూల్స్ అమలు చేసి బదిలీలు చేపట్టాలి

-పీఆర్‌టీయూ ప్రధాన కార్యదర్శి గోలి మనోహర్



మందమర్రి : ఉపాధ్యాయులకు సంబంధించి ఏకీకృత సర్వీస్ రూల్స్‌కు రాష్ట్రపతి ఆమోదం తెలిపిన నేపథ్యంలో దీనిని అమలు చేసి బదిలీల ప్రక్రియను చేపట్టాలి. పెండింగ్‌లో ఉన్న డిఎస్సీని వెంటనే నిర్వహించాలి. సర్వీస్ రూల్స్‌కు సంబంధించి హైకోర్టు స్టేను వెంటనే ఎత్తి వేయించాలి. విద్యాభివృద్ధికి సంబంధించి పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి. ఉపాధ్యాయ ఉద్యోగులకు తీరని నష్టం చేకూర్చే సీపీఎస్ పింఛన్ విధానాన్ని రద్దు చేస్తూ ఓపీఎస్ పాత విధానాన్ని కొనసాగించాలి. విద్యా ప్రమాణాలను మెరుగు పరచడానికి విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయ పదోన్నతులు వెంట నే కల్పించాలి. జూనియర్ లెక్చరర్‌లకు సంబంధించి 223 జీవోను రద్దు చేసి 1992 లో అమలు చేసిన 302 జీవోఓను అమలు పరిచి జూనియర్ లెక్చరర్‌లుగా పదోన్నతులు, డైట్ లెక్చరర్‌లకు పదోన్నతులు కల్పించాలి.

బీట్‌లు పెంచారు.. సిబ్బందిని మరిచారు!

బోథ్: జిల్లాల సంఖ్య పెరగడంతో పాటు జిల్లాలోని అటవీశాఖ రేంజ్‌ల సంఖ్య సైతం పెరిగింది. ఆయా రేంజ్‌లో బీట్‌ల సంఖ్యను కూడా అధికారులు పెంచారు. అయితే బీట్ల సంఖ్యకు అనుగుణంగా సిబ్బంది లేక పోవడంతో అడవులు స్మగ్లర్ల చేతిలో నరికివేతకు గురువుతున్నాయి. బోథ్ రేంజ్ పరిధిలో ఒక్కప్పుడు 12 బీట్లు ఉండగా ప్రస్తుతం 33 బీట్లకు పెరిగింది. ఒక్కో బీట్ ఆఫీసర్ తన బీట్‌లోని చెట్లను పరిరక్షించుకునే బాధ్యత ఉంది. అయితే ఒక వేళ వారి వారి బీట్లలో కలప అక్రమ రవాణాకు గురైతే సంబంధిత బీట్ ఆఫీసర్లపై వేటు పడుతోంది. బోథ్ రేంజ్ పరిధిలో 14, నేరడిగొండ రేంజ్ పరిధిలో 19 బీట్‌లను ఏర్పాటు చేశారు. గతంలో బోథ్ రేంజ్ పరిధిలో బోథ్, నేరడిగొండ మండలల్లోని అడవులు రేంజ్ పరిధిలోకి వచ్చేవి. 12 బీట్‌లకు గాను 7 నుంచి8 మంది బీట్ ఆఫీసర్లు పని చేసే వారు. అయితే ప్రస్తుతం 33 బీట్లు ఉండగా కేవలం 12 మంది బీట్ ఆఫీసర్లతో అడవులపై నిఘా ఉంచారు. అడవుల పరిరక్షణ అరకొర సిబ్బందితో సాధ్యం కాక పోవడంతో ప్రతీ రోజు స్మగ్లర్ల ధన దాహానికి అడవులు అంతరించి పోతున్నాయి. స్మగ్లర్లు రోజు ఒక చోట అడవులను నరికి వేస్తునే ఉన్నారు. దీంతో అడవుల పరిరక్షణ అధికారులకు తలకు మించిన భారంగా మారుతోంది.



ప్రజల సహకారం తప్పని సరి..



అడవుల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం తప్పని సరి మారుమూల గ్రామాల్లో స్మగ్లర్లు తమ పంతను కొనసాగిస్తునే ఉన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒక్కో బీట్ ఆఫీసర్ ఓ చోట చూసిన అడవిని మరో నెల రోజుల వరకు అటు వైపు వెళ్లేందుకు వీలుకాకుండా విస్తీర్ణం ఉందన్నారు. పూర్తి స్థాయిలో సిబ్బంది లేక పో వడం వల్ల కొంత ఇబ్బందికరంగా ఉంది. ప్రతీ ఒక్కరూ అడవులు పరిరక్షించుకునేందుకు కృషి చేయాలి.

- రేంజ్ అధికారి మనోహర్

ద్విచక్రవాహనాల దొంగ అరెస్టు

- 9 ద్విచక్రవాహనాలు స్వాధీనం
- పరారీలో ఇస్మాయిల్



వివరాలను వెల్లడిస్తున్న ఆదిలాబాద్ ఎస్పీ శ్రీనివాస్

ఆదిలాబాద్‌టౌన్: గత కొన్ని నెలలుగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ద్విచక్రవాహనాలను దొంగిలిస్తున్న దొంగను పోలీసులు అరెస్టు చేసినట్లు ఆదిలాబాద్ ఎస్పీ ఎం.శ్రీనివాస్ తెలిపారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ద్విచక్రవాహనాల దొంగను హాజరుపర్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా ద్విచక్రవాహనాల దొంగతనానికి పాల్పడుతూ జిల్లా కేంద్రంలోని గాంధీనగర్‌కు చెందిన సయ్యద్ ఫారుఖ్, ఇస్మాయిల్‌లు వాటిని తక్కువ ధరకు విక్రయిస్తున్నారన్నారు. ఈ సందర్భంలో పోలీసులకు వచ్చిన పక్కా సమాచారం మేరకు గత కొన్ని నెలలుగా ఈ ఇద్దరి కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారని అన్నారు. సీసీఎస్, వన్ టౌన్ పోలీసులు గాలింపు చర్యలో భాగంగా పక్కా సమాచా రంతో గాంధీ చౌక్‌లో పట్టణ సీఐ వి.సురేష్, సీసీ ఎస్ పోలీసులతో కలిసి వాహనాల తనిఖీలు ని ర్వహించారు. అనుమానాస్పదంగా ద్విచక్రవాహనంపై వస్తున్న సయ్యద్ ఫారుఖ్‌ను పట్టుకోని విచారించగా తన పేరు సయ్యద్ ఫారుఖ్ అని మహారాష్ట్ర అర్నిగ్రామస్థుడని తెలిపాడు. ప్రస్తుతం పట్టణంలోని అన్న సయ్యద్ ఇస్మాల్‌తో కలిసి గాం ధీనగర్‌లో ఉంటూ ద్విచక్రవాహనాల దొంగతనాలు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం దొంగిలించిన వాహనాలను మూతపడిన సీసీఐ సిమెంట్ పరిశ్రమలో దాచి ఉంచిచినట్లు తెలుపడంతో తమ పోలీసు బృందాలు వెళ్లి తొమ్మిది ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. గత నాలుగు నెలల క్రితం ఈ-బిట్ సిస్టం ప్రారంభించడంతో పట్టణంలో అన్ని ప్రాతాల్లో దృష్టి సారించగలుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. వీడియో రికార్డింగ్ చేయడంతో అనుమానాస్పదంగా ఉన్న ప్రాంతాల్లోని వీడియోక్లిప్పింగ్‌లు క్షుణ్ణంగా పరిశీలించడంతో అవి దర్యాప్తులో కీలకంగా దోహదపడుతున్నాయని ఎస్పీ పేర్కొన్నారు. అంతేకాకుండా సీసీఎస్, పట్టణ పోలీసులతో కలిసి నేరాలను పూర్తిగా అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఇదే సందర్భంలో నిందితుడు సయ్యద్ ఫారుఖ్ సోదరుడు సయ్యద్ ఇస్మాల్ పరారీలో ఉన్నాడని తెలిపారు. దొంగలించబడిన వాహనాలను బాధితులను అప్పగించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. నేరాలను అదుపు చేసేందుకు కృషి చేసిన పోలీసులకు నగదు రివార్డును అందించారు. ఈ సమావేశంలో డీఎస్పీలు లక్ష్మీనారాయణ, కె.నర్సింహారెడ్డి, పట్టణ సీఐ వి.సురేష్, ఎస్సైలు ఎస్‌ఏ బాఖీ, జాదవ్ గుణవంత్‌రావు, హెడ్‌కానిస్టేబుల్ సిరాజ్‌ఖాన్, ఎ.వెంకటస్వామి, కానిస్టేబుళ్లు జాకిర్ అలీ, ఎ.రమేష్, మంగల్‌సింగ్, మహేందర్, రమణ, విఠల్, రాహుల్, తిరుపతి తదితరులున్నారు.

బిర్యానీ హౌస్‌లలో అధికారుల తనిఖీలు



యజమానికి జరిమానా విధిస్తున్న అధికారులు

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ జిల్లాలో ఎన్నో రోజులుగా నిల్వ ఉంచిన మాంసంతో బిర్యానీలను విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్న బిర్యానీ హౌస్‌లపై మున్సిపల్ అధికారులు తనిఖీ చేశారు. గురువారం మున్సిపల్ కమిషనర్, శానిటరీ, ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌లు అంబేద్కర్ చౌక్‌లోని బావార్చి, బస్టాండ్ ఎదుట ఉన్న లోటస్ బిర్యానీ హౌజ్‌లలో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ముందుగా బావార్చి బిర్యానీ హోటల్‌లో తనిఖీలు నిర్వహించిన కమిషనర్ మారుతి ప్రసాద్, అధికారులు నిల్వ ఉన్న మాంసాహార పదార్థాలను స్వాధీనం చేసుకొని పినాయిల్ వేశారు. ఈ సందర్భంగా నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను, మాంసాహారాలను విక్రయిస్తున్న బావార్చి హోటల్ యజమాని మునీర్ పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం జరిమానా విధించారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న బాటిళ్లు

అక్రమంగా తరలిస్తున్న దేశీదారు స్వాధీనం

ఆదిలాబాద్‌టౌన్: మహారాష్ట్ర నుంచి ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని మాండగాడ గ్రామానికి అక్రమంగా తరలిస్తున్న దేశీదారును గురువారం ఎక్సైజ్ ఎన్‌పోర్స్‌మెంట్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు జిల్లా కేం ద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వాధీనం చేసుకున్న దేశీదారు బాటిళ్లను చూపించారు. అనంతరం సీఐ ఎ.రాకేష్ మాట్లాడుతూ ముందస్తు సమాచారం మేరకు మాటు అకునూరి లస్మన్నను మాండగాడ గ్రామ శివారం వద్ద గమనించి పట్టుకునే ప్రయత్నం చేశామన్నారు. కాని ఆయన పారిపోవడంతో ఆరు దేశీదారు బాక్స్‌లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇందులో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో ఇద్దరు చౌకీదార్ల సస్పెన్షన్

ఖానాపూర్ రూరల్ : నిర్మల్ జిల్లా ఖానాపూర్ అటవీ క్షేత్రం పరిధిలోని మందపెల్లి ఎఫ్‌బీవో సూర్యనారాయణరాజు, ఎక్బాల్‌పూర్ ఎఫ్‌బీవో లక్ష్మీనర్సయ్యలను సస్పెండ్ చేసినట్లు పారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ రవీందర్ తెలిపారు. గత నెలరోజుల క్రితం హైదరాబాద్ నుంచి స్పెషల్ విజిలెన్స్ అధికారులు ఖానాపూర్, ఎక్బాల్‌పూర్, తర్లపాడ్, సత్తనపెల్లి, నాగాపూర్, మందపెల్లి, బీట్‌లలో తనిఖీలు నిర్వహించారని, ఈ కార్యక్రమంలో మందపెల్లి, ఎక్బాల్‌పూర్ బీట్‌లలో చెట్ల నరికివేత విచ్చలవిడిగా ఉండటంతో, వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు రావటంతో గురువారం సస్పెండ్ చేయటం జరిగిందని చెప్పారు.

'వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి'

బోథ్: వినాయక చవితి ఉత్సవాలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై శ్రీనివాస్ కోరారు. గురువారం మండలంలోని కౌట(బి) గ్రామంలో గ్రామస్థులతో యువజన సంఘాల వారితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గడ్డం లింగన్న అధ్యక్షత వహించగా సహకార సంఘ చైర్మన్ ఎన్.బాపురెడ్డి, ఉపసర్పంచ్ ఎస్.రమణారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గణేష్ మండపాలను ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిమజ్జనం రోజున డీజేలను వినియోగించ రాదన్నారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులు గాజుల సురేందర్, టీఆర్‌ఎస్ గ్రామ నాయకులు డాక్టర్ స్వామి, కల్యం మురళీధర్ రెడ్డిలు పాల్గొన్నారు.

ప్రాజెక్టుల రూపకల్పనపై ఉపాధ్యాయులకు శిక్షణ

నిర్మల్‌కల్చరల్: 26వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రాజెక్టుల రూప కల్పనకు గురువారం డీఈవో కార్యాలయంలో ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహించారు. ప్రతీ పాఠశాలలో ఐదుగురు విద్యార్థులతో ప్రాజెక్టు రూప కల్పన చేయాలని డీఈవో ప్రణీత సూచించారు. ఖానాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో, మామడ, పెంబి, కడెం, దస్తూరాబాద్ టీచర్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతీ స్కూల్ నుంచి ఒక ఉపాధ్యాయుడు శిక్షణకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీ.శ్రీనివాస్, టి. శ్రీనివాస్‌లున్నారు.

ముగిసిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

నిర్మల్‌టౌన్: బీజేవై యువమోర్చ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్‌టీఆర్ మినీ స్టేడియంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు గురువారంతో ముగిశాయి. కుభీర్ మండల డోడర్న జట్టు విజయం సాధించింది. అనంతరం బీజెవైఎం రాష్ట్ర కార్యదర్శి జలేంధర్ రెడ్డి మాట్లాడుతూ బీజెవైఎం జాతీయ అధ్యక్షుడు పూనం మహజన్ పిలుపు మేరకు పోటీలను నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో ఐఐఓఆర్ మెంబర్ అయ్యన్న గారి భూమయ్య, బీజేపీ గోదావరి కృష్ణ జలాల కమిటీ రాష్ట్ర కన్వీనర్ రావుల రాంనాథ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు అంజు కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మ రాజు, నిర్మల్ జిల్లా అధ్యక్షులు కొరిపల్లి శ్రావణ్ రెడ్డి, బీజెవైయం రాష్ట్ర ఉప్యాక్షుడు రాజేశ్, ఖేల్ భారత్ నిర్మల్ జిల్లా కన్వీనర్ ఓడిసెల అర్జున్, చెల్లసాయి, నాయకులు అయిండ్ల రమేష్, అనుముల శ్రావణ్, అనిల్ కుమార్, కార్తీక్, విఠల్, నవీన్‌లు పాల్గొన్నారు.

బాధన్‌కుర్తిలో నూతన కార్యవర్గం ఎన్నిక

ఖానాపూర్‌రూరల్: ఖానాపూర్ మండల బాధన్‌కుర్తి కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని నియోజకవర్గ నాయకులు దయానంద్ శేఖర్, యూత్ మండల అధ్యక్షుడు శెట్టి శ్యాం మోహన్ రావు ఆధ్వర్యంలో గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కాంతి నడ్పి పెద్ద లింబాద్రి, ఉపాధ్యక్షుడిగా రాజ్యం నరేష్, కార్యవర్గ సభ్యులుగా గంగన్న, విలాస్, రాజేంధర్, సాజిద్, శ్రీనివాస్, రాకేష్‌లను అలాగే యూత్ అధ్యక్షులుగా నవీన్, ఉపాధ్యక్షులుగా కొండ రఘు, కార్యవర్గ సభ్యులుగా సాగర్, సురేష్, రమేష్, ఓడ్నాల నాగరాజు, మహేశ్, గణేష్‌ను ఎన్నుకున్నారు.

'బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి'



కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

సోన్: మండల కేంద్రంలో గురువారం బీజేపీ పార్టీ కార్యవర్త సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోదావరి కృష్ణ జలాల కమిటీ కన్వీనర్ రావుల రాంనాథ్ హాజరై మాట్లాడుతూ పార్టీ పటిష్టత కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. 2019లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐవోఆర్ సభ్యులు అయ్యన్నగారి భూమయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఆడెపు సుధాకర్, నాయకులు అంజు కుమార్ రెడ్డి, దళిత మోర్చ జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్, మండలాధ్యక్షుడు నరేష్, ప్రధాన కార్యదర్శి ముత్యం, నాయకులు ప్రకాష్, సంతోష్, మోహన్ పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతుకు ఫారెస్ట్ అధికారుల ఆర్థిక సహాయం అందజేత

నర్సాపూర్ (జి): మండలంలోని గొల్లమాడ గ్రామానికి చెందిన ఎరుకల భూమన్న గత సంవత్సరం అడవి పంది దాడిలో మొక్క జొన్న పంట నష్టపోయాడు. ఫారెస్ట్ అధికారులు రూ. 75వేలను అందించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి ఎండి ఇర్ఫానొద్దీన్, బీట్ అధికారి ఈశ్వర్, సర్పంచ్ కప్పల భోజన్న, ఎంపీటీసీ పాపెన్ రాజేశ్వర్, భూమేష్ తదితరులున్నారు.



ఆర్థిక సహాయం అందిస్తున్న దృశ్యం



సినిమా గైడ్ నిర్మల్

తిరుమల: నేనే రాజు నేనే మంత్రి

వేంకటేశ్: జయ జానకి నాయకా

నారాయణ: ఫిదా

సీఎం సభకు తరలిన గులాబీల దండు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి



దస్తూరాబాద్‌లో సీఎం సభకు వెలుతున్న నాయకులు



దిలావర్‌పూర్ నుంచి బైక్ యాత్ర..

నిర్మల్‌కల్చరల్: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ సభకు గురువార నిర్మల్ జిల్లా కేంద్రం నుంచి జనం భారీగా తరలివెళ్లారు. నిర్మల్ నియోజకవర్గం నుంచి దాదాపు 50వేలకు పైగా ఎన్టీఆర్ మినీ స్టేడియానికి చేరుకొని కలిసికట్టుగా బయలు దేరారు. మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, పట్టణాధ్యక్షులు ధర్మాజీ రాజేంధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎర్రవోతు రాజేంధర్, టీఆర్ఎస్ యువ నాయకుడు అల్లోల గౌతంరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీతో వెళ్లారు. సభకు డప్పు వాయిద్యాలతో పాటు నృత్యాలు చేస్తూ కార్యకర్తలు, విద్యార్థులు ఉత్సాహంగా తరలివెళ్లారు. డిజే సౌండ్ సిస్టంతో పెద్ద ఎత్తున పాటలు పాడుతూ కళాకారులు నృత్యాలు చేశారు. నిర్మల్ నుంచి హైదరాబాద్ వెళ్లే జాతీయ రహదారి గులాబీ దండు జైత్రయాత్రతో కిక్కిరిసిపోయాయి. ఎటుచూసిన గులాబీ మయంగా మారిపోయింది.

లక్ష్మణచాంద: మండల కేంద్రం నుంచి సీఎం కేసీఆర్ సభకు టీఆర్ఎస్ నాయకులు బైక్ ర్యాలీ చేపట్టారు. శ్రీరాంసాగర్ పునరుజ్జీవం ప్రాజెక్టుకు సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేయనున్నందున నాయకులు, కార్యకర్తలంతా ద్విచక్రవాహనాలపై నినాదాలు చేస్తూ వెళ్లారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా కార్యదర్శి ఆడ్వాల రమేష్, బి.సి ఎల్ కార్యదర్శి ఈటెల శ్రీను, మండలాధ్యక్షులు రఘునందన్‌రెడ్డి, కార్యదర్శి క్రిష్టారెడ్డి, గుజ్జారి గణేష్, స్థానిక సర్పంచ్ నారాయణ, ఎంపీటీసీలు లక్కాల గంగయ్య, మొగ్గం ప్రభాకర్, కో ఆప్షన్ మెంబర్ జహీరొద్దిన్, నాయకులు ఓస రాజేశ్వర్, ఓస మల్లయ్య, కూన పోశెట్టి వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులున్నారు.

దస్తూరాబాద్: దస్తూరాబాద్‌తో పాటు మండలంలోని భూత్కూర్, మున్యాల్, రేవోజిపేట్ గోడిసిర్యాల్, బుట్టాపూర్ గ్రామాల్లో టీఆర్ఎస్ నాయకులు గురువారం పోచంపాడ్‌లో జరిగే సీఎం బహిరంగ సభకు భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ముడికె ఐలయ్య యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ చుంచు భూమన్న, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మల్లేష్ రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు పల్లికొండ సురేష్, చించు రాములు, దుర్గం హరిదాసు, రాజా నర్సయ్య తదితరులున్నారు.

ఖానాపూర్ రూరల్: సీఎం సభకు ఖానాపూర్ మండలం నుంచి మహిళలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. వారికి మాజీ జడ్పీటీసీ రాథోడ్ రాము నాయక్, అంకం రాజేంధర్ వసతులను ఏర్పాటు చేశారు.

దిలావర్‌పూర్: పోచంపాడ్‌లో జరిగిన ఎస్సారెస్పీ పునరుజ్జీవం సభకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి టీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు భారీగా తరలివెళ్లారు. ఆయా గ్రామాలకు ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేటు వాహనాలను సమకూర్చారు. ఆయా గ్రామాల్లోని మహిళా సంఘాల సభ్యులు, యువకులు వెళ్లారు.

సోన్: ఎస్సారెస్పీ పునరుజ్జీవం సభకు సీఎం కేసీఆర్ వస్తున్నందున సోన్ మండలంలోని ఆయా గ్రామాలను నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలివెళ్లారు. గురువారం జరిగే సభకు టిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షలు మోహినొద్దిన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలను తరలించారు. సభకు వెళ్లే ప్రజల కోసం ప్రత్యేక వాహనాలను కేటాయించారు. ఈ సభకు వెళ్ళిన వారిలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్, కూచన్‌పల్లి సర్పంచ్ బండి లింగన్న, జక్క రాజేశ్వర్, గడ్డం నర్సయ్య, నాయకులు వినోద్, కాంతయ్య, జగన్, గంగాధర్ ఉన్నారు.

పెంబి: నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల టీఆర్ఎస్ కార్యకర్తలు కలిసికట్టుగా బహిరంగ మహాసభకు బయలు దేరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పుప్పాల శంకర్, సర్పంచ్ రమేష్, లలిత, శకుంతల, ఎంపీటీసీ అస్పాక్, రాజేందర్, ఉపసర్పంచ్ శంకర్, తదితరులున్నారు.



నినాదాలు చేస్తూ సీఎం సభకు..



కలిసి కట్టుగా సీఎం సభకు పయనం



డిజే ఎదుట టీఆర్ఎస్ నాయకుల నృత్యం

మరుగుదొడ్ల నిర్మాణాల పరిశీలన



నిర్మాణాలను పరిశీలిస్తున్న అధికారి శేఖర్

మామడ: మండలంలోని కొరిటికల్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్లను గురువారం డెవలప్‌మెంట్ అధికారి శేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మించే మరుగుదొడ్లను ఈ నెల 15లోగా పూర్తి చేసే విధంగా చూడాలని ఈజీఎస్ అధికారులకు సూచించారు. ప్రతీ ఒక్కరు మరుగుదొడ్డి నిర్మించుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పరిమండల్ గ్రామంలో నూతనంగా మరుగుదొడ్లను నిర్మించుకున్న లబ్దిదారులకు చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రం భీంబాయి, ఈవోపీఆర్డీ కమలాకర్, ఎపివో జయదేవ్ ఉన్నారు.

'ఆకతాయిలు వేధిస్తే 100 కు ఫోన్ చేయండి'



ప్రభుత్వ కళాశాల విద్యార్థినులతో మాట్లాడుతున్న షీ టీం ఏఎస్సై అనిత

నేరడిగొండ: ఆకతాయిలు వెంటపడితే 100 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని షీటీం ఏఎస్సై అనిత అన్నారు. గురువారం మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల భద్రత కోసమే ప్రభుత్వం షీటీంలను ఏర్పాటు చేసిందన్నారు. మొదటగా కౌన్సెలింగ్ ఇస్తామని మార్పు రాకుంటే రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో షీటీం హెచ్‌సీ సుశీల,ఎస్సై వెంకన్న కళాశాల అ ధ్యాపక బృందం పాల్గొన్నారు.

నేడు లోలంలో సీనియర్ బాల బాలికల ఖోఖో సెలక్షన్స్

దిలావర్‌పూర్: మండలంలోని న్యాలోలం లిటిల్ స్కాలర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉమ్మడి జిల్లా సీనియర్ బాల బాలికల ఖోఖో సెలక్షన్స్ నిర్వహించను న్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు, సరియైన ధృవ పత్రాలతో ఈ పోటీలల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ పోటీలల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయిలో పాల్గొనేలా శిక్షణిస్తామన్నారు.

'బీజేపీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేస్తాం'

కడెం: బీజేపీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేస్తామని బీజేపీ జిల్లా కార్యదర్శి పి. సతీశ్వర్‌రావు అన్నారు. కడెంలోని నీటి పారుదల శాఖ అతిథి గృహంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. మోడీ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం ఎనలేని కృషి చేస్తుందన్నారు. బీజేపీ ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి గ్రామాల వారిగా ప్రజలను చైతన్యం చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు సత్తన్న యాదవ్, మండల కార్యదర్శి రవీంధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రాములు, వెంకటేశ్ తదితరులున్నారు.

రాథోడ్ వ్యవహార శైలిని మార్చుకోవాలి

● మార్కెట్ కమిటీ చైర్మన్ సక్కారాం శ్రీనివాస్

ఖానాపూర్: మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ వ్యవహార్‌శైలి మార్చుకుంటే భాగుంటుందని ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సక్కారాం శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఎదుటనే రాథోడ్ తనను అవమానించే రీతిలో ప్రవర్తించడం సబబు కాదన్నారు. అదే గదిలో తాము కూడా ఉన్నామని ఖానాపూర్ జడ్పీటీసీ సునిత, కడెం ఎంపీపీ భుక్య అమ్మి, ఇంద్రవెల్లి మాజీ ఎంపీపీ ఈశ్వరీబాయిలు తెలిపారు. రాథోడ్‌పై ఎమ్మెల్యే రేఖానాయక్ ఖానాపూర్ పోలీస్ స్టేషన్‌లో చేసిన ఫిర్యాదును ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తీసుకునేది లేదని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ సర్పంచ్ సత్యనారాయణ, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బక్కశెట్టి కిషోర్, ప్రధాన కార్యదర్శి గౌరైగంగాధర్, ఏఎంసీ డైరెక్టర్లు జన్నారపు శంకర్, గుగ్గిళ్ల సతీష్, అశోక్ రావు, జిల్లా నాయకులు పుప్పాల గజేందర్, దాడిశెట్టి రాజా రెడ్డి, గౌరికార్ రాజు, రాజగంగన్న, కథులాపురం శ్రీనివాస్, వెంకటప్పయ్య, షకీల్, నస్సీర్, ఇర్ఫాన్, గంగనర్సయ్య, తదితరులున్నారు.

ఘనంగా ఎమ్మెల్యే రేఖా పెళ్లిరోజు వేడుకలు

ఖానాపూర్: మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, ఎమ్మెల్యే అనుచరులు గురువారం ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖా శ్యాంనాయక్ పెళ్లి రోజు వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసారు. అనంతరం దంపతులను సన్మానించారు. ఎమ్మెల్యే దంపతుల కాన్వాస్ చిత్రపటాన్ని వారికి అభిమానులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ జడ్పీటీసీ సునిత, మార్కెట్ కమిటీ చైర్మన్ సక్కారాం శ్రీనివాస్, కడెం ఎంపీపీ అమ్మీ, సర్పంచ్ సత్యనారాయణ, ఇంద్రవెల్లి మాజీ ఎంపీపీ ఈశ్వరీ బాయి, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బక్కశెట్టి కిషోర్, ప్రధాన కార్యదర్శి గౌరైగంగాధర్, ఏఎంసీ డైరెక్టర్లు జన్నారపు శంకర్, గుగ్గిళ్ళ సతీష్, అశోక్ రావు, జిల్లా నాయకులు పుప్పాల గజేందర్, దాడిశెట్టి రాజారెడ్డి, గౌరికార్ రాజు, రాజగంగన్న, కథులాపురం శ్రీనివాస్, షకీల్, నస్సీర్, తదితరులున్నారు.

ఎమ్మెల్యే కొండా సురేఖను సన్మానించిన ఎమ్మెల్యే రేఖా



ఎమ్మెల్యే సురేఖను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రేఖా

ఖానాపూర్: వరంగల్ తూర్పు ప్రాంతం ఎమ్మెల్యే కొండా సురేఖను ఎమ్మెల్యే రేఖా నాయక్ గురువారం సన్మానించారు. నిజామాబాద్ జిల్లా పోచంపాడ్‌లో నిర్వహించిన ముఖ్యమంత్రి బహిరంగ సభకు వచ్చి తిరిగి వరంగల్ వెళ్తున్న సమయంలో ఎమ్మెల్యే రేఖా నివాసానికి వచ్చారు. ఆమెను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బక్కశెట్టి కిషోర్, ప్రధాన కార్యదర్శి గౌరైగంగాధర్, నాయకులు కథులాపురం శ్రీనివాస్, రాజగంగన్న, నస్సీర్, ఇర్ఫాన్, చింటు, తదితరులున్నారు.

'ప్రభుత్వాసుపత్రిలోనే ప్రసవం చేసుకోవాలి'

ఖానాపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో ప్రసవమైన ఖానాపూర్‌కు చెందిన సరితకు గురువారం ఆసుపత్రి సూపరింటెండెంట్ వేణు గోపాలకృష్ణ కేసీఆర్ కిట్‌ను అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో ప్రసవం చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రొత్సహకాలను పొందాలన్నారు.



ప్రభుత్వాసుత్రిలో బాలింతకు కేసీఆర్ కిట్‌ను అందజేస్తున్న దృశ్యం

చేతులను శుభ్రంగా కడుక్కోవాలి

● నులి పురుగుల నిర్మూలనపై అవగాహన సదస్సులు, మాత్రల పంపిణీ



నులి పురుగు మందును వేస్తున్న సరస్వతీ



విద్యార్థులకు మందును అందిస్తున్న దృశ్యం



చిన్నారులకు మాత్రలు వేస్తున్న దృశ్యం

నిర్మల్‌టౌన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భాగ్య హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు నులి పురుగుల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భాగ్య హెల్త్ కమిటీ కోఆర్డినేటర్ సరస్వతీ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. నులి పురుగులు శరీరంలోకి ప్రవేశించడం వల్ల జీర్ణ వ్యవస్థపై కలిగే దుష్ప్రభావాలను వివరించారు. జిల్లా ఆరోగ్య శాఖ అధికారి నులి పురుగుల నివారణ మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పిజి రెడ్డి, విఠల్, శ్రీనివాస్, అనిల్, ఉమేష్, నహీదా, నూరీన్ తదితరులున్నారు.

నిర్మల్‌టౌన్: జాతీయ నులి పురుగుల కార్యక్రమాన్ని పట్టణంలోని కస్తుర్బా ఉన్నత పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయులు ప్రహ్లద్ అధ్యక్షతన నిర్వహించారు. పిల్లలందరూ అన్నం తినే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. చేతి గోర్లలోని జిడ్డును ఎప్పటికప్పుడూ తొలగించుకోవాలన్నారు. గొర్లను చిన్నవిగా ఉంచుకోవాలన్నారు. పరిశుభ్రమైన నీటిని తాగాలని, ఆహారంపై మూతలు ఉంచాలన్నారు. పండ్లను, కూరగాయాలను శుభ్రమైన నీటితో కడిగి తినాలన్నారు. అనంతరం విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలను వేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్‌రావు, గజేంధర్, ఇర్ఫాన్ షేక్, మంజుల, నారాయణ, రాములు, శ్రీనివాస్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కడెం: మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థులకు పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ మానస నులి పురుగుల నివారణ మాత్రను పంపిణీ చేశారు. నులి పురుగుల ద్వారా పిల్లల్లో ఎదుగుదల లోపిస్తుందన్నారు. తట్టు, రూబెల్లా టీకాలు ఈ నెల 17 నుంచి వేస్తామని, విద్యార్థులకు టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ఎస్‌వో విమల, పీహెచ్‌సీ సూపర్ వైజర్ గోపాల్, నర్సయ్య పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని ఆయా అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం నట్టల నివారణ మందును పంపిణీ చేశారు. వైద్య శాఖ, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 19 సంవత్సరాల్లోపూ వారికి మాత్రలను వేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయగౌరి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దిలావర్‌పూర్: పిల్లల్లో పౌష్టికాహార లోపం, రక్తహీనతకు కారణమైన నులి పురుగులను నిర్మూలించేందుకు పిల్లలందరికీ తప్పనిసరిగా నులి పురుగుల నిర్మూలన మందులను వేయాలని క్లస్టర్ హెల్త్ అధికారి రాజేశ్వర్‌పాండే అన్నారు. గురువారం మండలంలోని గుండంపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులి పురుగులపై అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులందరికీ నులి పురుగుల నిర్మూలన మందులను వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి కస్తూరి శంకర్, హెల్త్ అసిస్టెంట్ ఎస్. రమణా రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ వేణురావు, ఎఎన్‌యంలు సత్తవ్వ పాల్గొన్నారు.

సారంగాపూర్: నులి పురుగులను నిర్మూలించేందుకు విద్యార్థులకు నివారణ మాత్రలను పంపిణీ చేశామని సారంగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి అవినాష్ అన్నారు. గురువారం మండలంలోని స్వర్ణ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు నులి పురుగుల వలన వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు నులి పురుగు నివారణ మాత్రలను వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్, హెల్త్ సూపర్ వైజర్ కెయం గౌడ్, ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి, ఎఎన్‌యం అనసూయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నర్సాపూర్ (జి): తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన జాతీయ నులి పురుగుల కార్యక్రమాన్ని నర్సాపూర్ మండల కేంద్రంలోని ఉర్దూమీడియం పాఠశాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎన్‌ఎంలు మాట్లాడుతూ పిల్లలందరూ అన్నం తినే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. వీటితో పాటు ఇంటి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ వ్యాధి సోకితే పిల్లలు బలహీనులు అవుతారని పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల నుంచి 19 ఏళ్లలోపూ వారందరూ ఈ మాత్రలను వేసుకోవాలన్నారు. వీటిపై నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. అనంతరం విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలను వేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎంలు సునందా, శకుంతల, అంగన్వాడీ గంగామణి, ఆశ వర్కరు, సిబ్బంది కవిత, స్వప్న, స్వరూప తదితరులున్నారు.



నివారణ మాత్రలు వేస్తున్న ఏఎన్‌ఎంలు



మాత్రలను పంపిణీ చేస్తున్న డాక్టర్ అవినాష్

ఇంటర్వ్యూ

వన్యప్రాణులను వేటాడితే ఏడేళ్ల వరకు జైలు శిక్ష



జైపాల్ రెడ్డి, ఇంచార్జీ అటవీరేంజ్ అధికారి

ఆంధ్రజ్యోతి: ఖానాపూర్ అడవుల్లో వన్యప్రాణుల వేట సాగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాటి నివారణకు ఏ విధమైన చర్యలు చేపడుతున్నారు.?

అధికారి: వన్యప్రాణుల వేట తీవ్ర నేరంగా పరిగణించబడుతుంది. కవ్వాల్ టైగర్ రిజర్వు పరిధిలో ఖానాపూర్ ప్రాంతం ఉన్నందున వన్యప్రాణులకు హాని తలపెట్టేవారిని వదిలిపెట్టం. వన్యప్రాణులను వేటాడితే నూతన చట్టాల ఆధారంగా రూ. 5 లక్షల జరిమాన లేదా ఏడేళ్ళ జైలు శిక్షపడే అవకాశం ఉంది.

ఆంధ్రజ్యోతి: ఖానాపూర్ అడవుల్లోంచి అక్రమంగా తరలిస్తున్న కలపను నిత్యం ఏదో ఒక చోట పట్టుకుంటున్నారు. అయినప్పటికీ స్మగ్లింగ్ ఆగడం లేదు. స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు.?

అధికారి: కలప స్మగ్లింగ్‌ను నివారించేందుకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నాం. నిత్యం తనిఖీలు నిర్వహిస్తున్నాం. కలప స్మగ్లింగ్ చేస్తూ మూడు సార్లు పట్టుపడితే పీడీ యాక్టు కింద కేసు నమోదు చేస్తున్నాం. కలప స్మగ్లర్లకు, వేటగాళ్లకు సంబంధించిన సమాచారాన్ని అందించిన వారికి ప్రొత్సహాకాలు అందజేస్తాం. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతాం. సెల్ నంబరు 7337552805కు సమాచారాన్ని అందించవచ్చు.

ఆంధ్రజ్యోతి: మూడవ విడుత హరిత హారం ఏ విధంగా సాగుతుంది?

అధికారి: ఇప్పటి వరకు వర్షాలు లేకపోవడంతో మొక్కలు నాటడాన్ని కాస్త నెమ్మదిగా కొనసాగించాం. ప్రస్తుతం రెండు మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్నందునా మొక్కలు నాటడాన్ని వేగవంతం చేస్తాం. ఖానాపూర్ నర్సరీలో ఉన్న పూల, పండ్ల మొక్కలను ఎవరైనా ఇళ్లలో పెంచుతామంటే ఖానాపూర్ మట్టుకు తమ వాహనంలోనే మొక్కలను ప్రజల ఇంటికి వచ్చి ఇస్తాం. - ఖానాపూర్

పీఆర్‌టీయూ మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక

ముథోల్: మండల కేంద్రం ముథోల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం సాయంత్రం పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు బి.వి.రమణారావు ఆధ్వర్యంలో ముథోల్ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముథోల్ పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా ఎ. మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ అబ్దుల్ ముఖీమ్, అసోసియేట్ అధ్యక్షుడిగా ఎస్.గంగాధర్, మహిళా ఉపాధ్యక్షులుగా పి.రేణుక, కార్యదర్శిగా టి.నర్సింగ్‌రావ్‌లు ఎన్నికైనట్లు తెలిపారు.

'ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం'

ముథోల్: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై అలుపెరగని పోరాటం చేసి ఎన్నో జీవోలు సాధించామని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు బీ.వీ. రమణారావు అన్నారు. మండల కేంద్రమైన ముథోల్‌లోని ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన పీఆర్‌టీయూ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభు త్వం చొరవ చూపి వెంటనే సర్వీస్ రూల్ రూపొందించి దసరా సెలవుల్లో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. 11వ వేతన సవరణ సంఘం చైర్మెన్‌ను వెంటనే ఏర్పాటు చేసి కొత్త వేతనాలను జూలై 2018 నుంచి అమలయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధనా కార్యదర్శి జనార్ధన్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మల్లారెడ్డి, సుదర్శన్, రాష్ట్ర బాధ్యులు ముఖీమ్, రాజేశ్వర్‌లు పాల్గొన్నారు.

'పార్టీ బలోపేతానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలి'

భైంసా: నియోజకవర్గ పరిధిలో పార్టీ బలోపేతానికి శక్తి కేంద్రాలు, బూత్ స్థాయి ప్రతినిధులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మ రాజు అన్నారు. గురువారం పట్టణంలో భైంసా మండల బీజేపీ శ్రేణులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాలకు అనుగుణంగా శక్తి కేంద్రాలు, బూత్ స్థాయి కమిటీలు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కోశాధికారి నిజాం వేణుగోపాల్, పార్టీ మండల అధ్యక్షుడు కె.దిగంబర్, ప్రతినిధులు ఎస్.సురేష్, అర్జున్, మల్లేష్, ముత్యం, సాయన్నలు పాల్గొన్నారు.

'త్రీఆర్ కార్యక్రమాన్ని పకడ్బందిగా చేపట్టాలి'

లోకేశ్వరం: ప్రభుత్వ పాఠశాలలో త్రీఆర్ కార్యక్రమాన్ని పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా మానిటరింగ్ అధికారి పరమేశ్వర్ అన్నారు. గురువారం పుస్పూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలతో పాటు రాయపుర్ కాండ్లీ, తదితర పాఠశాలను ఈ సందర్భంగా ఆయన పర్యవేక్షించారు. ఈసందర్భంగా త్రీఆర్ కార్యక్రమం అమలు తీరును ఆయన పరిశీలించారు. తెలుగు, గణీతం, ఆంగ్లం అభ్యసనాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల సమర్థ్యాలను ఆయన ప రిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా అధికారి రవీంధర్‌రెడ్డి పరిశీలన బృందం సభ్యులు పాల్, రాజేశ్వర్‌లున్నారు.

సీఎం సభకు భారీగా తరలిన టీఆర్‌ఎస్ శ్రేణులు

కుభీర్: పోచంపాడ్‌లో గురువారం నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు మండల టీఆర్ఎస్ నాయకులతో పాటు కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. వీరి కోసం ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేశారు. మండలంలో నుంచి సుమారు 5వేల మంది సీఎం బహిరంగ సభకు తరలి వెళ్లారు. టీఆర్ఎస్ నాయకులు తూం రాజేశ్వర్, ఎన్నిల అనిల్, పుప్పాల పీరాజీ, మోహినోద్దిన్, శంకర్‌చౌహాన్, కుభీర్ సర్పంచ్ గోరేకర్‌బాబులు పాల్గొని బహిరంగ సభకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేశారు.

భైంసాలో..

భైంసా: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథకం శంఖుస్తాపన సందర్భంగా నిజామాబాద్ జిల్లా పోచంపాడ్‌లో గురువారం నిర్వహించిన బహిరంగ సభకు ముథోల్ నియోజకవర్గ పరిధి నుండి టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ఉదయం వేళలో బహిరంగ సభకు తరలివెళ్ళే వాహన శ్రేణిని జెండా ఊపి ప్రారంభించారు.

ముథోల్‌లో..

ముథోల్: నిజామాబాద్ జిల్లా పోచంపాడ్‌లో నిర్వహించే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రోగ్రామ్‌కి గురువారం ముథోల్ మండలం నుండి టీఆర్ఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్ళారు.

కుంటాలలో..

కుంటాల: నిజామాబాద్ జిల్లా పోచంపాడ్‌లో నిర్వహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం సభకు కుంటాల మండలం నుంచి గురువారం పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. మండల కన్వీనర్ జే.మహేంధర్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు అశోక్ రెడ్డి, అందకూర్ సర్పంచ్ బుచ్చన్న, టీఏసీఎస్ చైర్మన్ జుట్టు లక్ష్మన్ జెండా ఊపి కార్యక్రమం ప్రారంభించారు.

'శివాజీ మహారాజ్ విగ్రహాన్ని అవమానపరిచిన దుండగులను శిక్షించాలి'

భైంసా: రాష్ట్ర రాజధానిలోని రామాంతపూర్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి చెప్పుల మాల వేసి అవమానపరచిన దుండగులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని అరే మరాఠా నిర్మల్ జిల్లా అధ్యక్షుడు నరేష్ పటేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సంబంధిత విషయమై స్థానికంగా పత్రిక ప్రకటనను విడుదల చేశారు. దుర్మర్గామైన దుశ్చర్యకు పాల్పడిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టకుండా శిక్షించాలన్నారు. లేని పక్షంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరే మరాఠా సంఘం ప్రతినిధులు సోలంకి భీంరావు, సుభాష్‌పటేల్, నారాయణరావు పటేల్, ఉమకాంత్, రమకాంత్ పటేల్, సాయినాథ్‌లున్నారు.

పునరజ్జీవ సభకు తరలిన ఆర్టీసీ బస్సులు

● డిపోలోని 88 బస్సులో 75 బస్సుల కేటాయింపు ● అవస్థల పాలైన ప్రయాణీకులు

భైంసా: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవం పథకం శంకుస్థాపనను పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లాలోని పోచంపాడ్‌లో నిర్వహించిన బహిరంగ సభకు అధిక మొత్తంలో ఆర్టీసీ బస్సులను కేటాయించడంతో గురువారం సంస్థ ప్రయాణీకులు రాక పోకల విషయంలో అవస్థల పాలయ్యారు. భైంసా బస్సు డిపోలో సంస్థ, ప్రైవేట్ బస్సులు 88 ఉండగా ఇందులో నుంచి 75 బస్సులను ఆర్టీసీ అధికారులు పునరుజ్జీవం కార్యక్రమ బహిరంగ సభ కోసం కేటాయించారు. కేవలం 13 బస్సులు మాత్రమే ప్రధాన రూట్లలో తిప్పగా గ్రామీణ ప్రాంత రూట్లలోని బస్సులన్నింటినీ రద్దు చేశారు. ఆర్టీసీ అధికార యంత్రాంగం ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా బస్సులను రద్దు చేయడంతో ప్రయాణీకులు వేకువ జాము నుంచి రాత్రి వరకు పడరాని పాట్లు పడ్డారు. ప్రైవేట్ వాహనాలలో అవస్థలు పడుతూ రాక పోకలను నిర్వహించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. బస్సులు లేక బస్టాండ్ బోసి పోయి కన్పించింది.



భైంసాలో బస్సులు లేక వెలవెలబోతున్న బస్టాండ్

సేవ కార్యక్రమాలను మరింత విస్తృత పరచాలి

● న్యూఢిల్లీ రాష్ట్ర అధికార ప్రతినిధి చారి

భైంసా: పరిస్థితులకు అనుగుణంగా లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను మరింతగా విస్తృతపరచాలని న్యూఢిల్లీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా.ఎస్. వేణుగోపాల చారి, ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి స్థానిక ఎన్ఆర్ గార్డెన్స్‌లో జరిగిన లయన్స్ క్లబ్ భైంసా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. భైంసా డివిజన్ పరిధిలో లయన్స్ క్లబ్ విద్యా, వైద్య రంగాలకు సంబంధించి సేవలను మెరుగుపరచాలన్నారు. లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడు విలాస్ గాదేవార్, ప్రధాన కార్యదర్శి డా.ముత్యంరెడ్డి, కో శాధికారి డా.నరేష్ బచ్చువార్‌లు ప్రమాణ స్వీకారం చేపట్టారు. ఈ కార్యక్రమ ప్రొగామ్ ఇన్‌ఛార్జీగా చంద్రకాంత్ గుజరాతీ, కో-చైర్మెన్‌గా శివకుమార్ బచ్చువార్, వేడుక ఇన్ చార్జీగా వెంకటేష్ పార్డికర్, సంతోష్ కులకర్ణిలు వ్యవహరించారు. జిల్లా పరిధిలోని ఆయా ప్రాంతాల లయన్స్ క్లబ్ ప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. డివిజన్ పరిధిలో వివిధ రంగాల్లో సేవలు అందించిన పలువురు ప్రముఖులకు ఘనంగా సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు.

శుభ్రత, పరిశుభ్రతలపై అధిక ప్రాధాన్యతనివ్వాలి

భైంసా: వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు గాను విద్యార్థులు శుచి, శుభ్రత, పరిశుభ్రతలను పాటించాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డా.మురళీకృష్ణ సూచించారు. గురువారం డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి నులి పురుగు నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు భోజనాలు చేసే సమయంలో సబ్బుతో చేతులను శుభ్రపరుచుకోవాలన్నారు. మలమూత్ర విసర్జన అనంతరం కాళ్ళు, చేతులు శుభ్రంగా కడుగుకోవాలని అన్నారు.

భైంసా రూరల్‌లో..

భైంసా రూరల్: నులి పురుగు ప్రపంచ నులి పురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన నులి పురుగుల మందు పంపిణీ సందర్భంగా విద్యార్థులకు యూపీఎస్ ప్రధానోపాధ్యాయులు గంగాధర్ అవగాహన కల్పించారు. మండలంలోని ఆయా గ్రామాల పాఠశాలలు, గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు అల్బెండాజోల్ మందులను పంపిణీ చేశారు.

కుంటాలలో..

కుంటాల: మండల కేంద్రం కుంటాల హైస్కూల్‌తో పాటు అన్ని గ్రామాలోని ప్రభుత్వ, ప్రైవేటు అంగవాడీ కేంద్రాలలో గురువారం వైద్యాధికారులు నులిపురుగు మాత్రలను వేశారు. మండలంలో దాదాపు 10వేల మంది విద్యార్థులకు ఈ మాత్రలు వేయడం జరిగిందని హెల్త్‌సూపర్‌వైజర్ చిన్నన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మోహన్‌రావు, ఎపీడీవో శ్రీనివాస్‌రావు, తహసీల్దార్ సంతోష్‌రెడ్డి, పాఠశాల హెచ్ఎం ముత్యం, భైంసా డివిజన్ కమ్యూనిటీ హెల్త్ అఫీసర్ గిరిబాబున్నారు.

లోకేశ్వరంలో..

లోకేశ్వరం: మండల కేంద్రం లోకేశ్వరంతో పాటు ఆయా గ్రామాల్లో గురువారం నులి పురుగుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నులి పురుగుల మందు బిల్లలను విద్యార్థులకు వేశారు. ఈ సందర్భంగా డా.రాజశ్రీ లోకేశ్వరంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నులి పురుగుల మందులను వేశారు. మండలంలో 7వేల 199 మంది ఉండగా 7036 మందికి ఈ మందునువేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, విజయ, భోజన్న, రమేష్, భూమేష్, ఎల్లన్న, సురేష్‌రావు అశోక్‌లున్నారు.

కుభీర్‌లో..

కుభీర్: మండలం కేంద్రంతో పాటు మండలంలోని పల్సి, పార్డి(బి), మాలేగాం, కస్రా, సోనారి, నిగ్వా పార్డి(కె), సిర్పెల్లి గ్రామాల్లో గురువారం జాతీయ నూలి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో, ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో నూలి నిర్మూలన మాత్రలను వేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.శ్యాంకుమార్, వైద్య సిబ్బంది శ్రీనివాస్, సీమా, సరస్వతీ, సంగీత, అరుణ, యశోధలు పాల్గొన్నారు.



కుంటాల హైస్కూల్‌లో విద్యార్థులకు నులి పురుగు మాత్రలు వేస్తున్న దృశ్యం

విద్యలో వెనుకబడిన వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

కుంటాల: మండలంలోని ఆయా పాఠశాలల్లో చదువుల్లో వెనుకబడిని విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని జిల్లా సెక్టోరియల్ అధికారిణి స్వర్ణ అన్నారు. గురువారం మండలంలోని దౌనెల్లి ప్రాథమిక పాఠశాల, కుంటాల హైస్కూల్‌తో పాటు ప్రాథమిక పాఠశాల, ఆదర్శ పాఠశాల, కస్తూర్బా పాఠశాలలను సందర్శించి రికార్డులను తనిఖీచేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యాబోధన తీరును పరిశీలించారు. ఈమె వెంట ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు న్నారు.

నష్ట పరిహారం చెక్కు అందజేత

కుంటాల: మండల కేంద్రమైన కుంటాల చెందిన ఆప్క పెద్ద గజ్జారం అనే రైతు ఎకరం వరి పొలం గత రబీ సీజన్‌లో అడవి పందుల దాడిలో ధ్వంసం కాగా నష్టపరిహారంగా గురువారం అటవీశ శాఖ అధికారులు. రూ.13200 చెక్కును రైతుకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో సమ్మిరెడ్డి, ఎఫ్ఎస్‌వో ఇర్ఫాన్ ఉద్దీన్, ఎప్‌డీవో ఈశ్వర్, తదితరులున్నారు.

పీఆర్‌టీయూ మండల కార్యవర్గం ఎన్నిక

కుభీర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం పీఆర్‌టీయూ మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. అధ్యక్షుడిగా గడ్పాలె దత్తాత్రి, ప్రధాన కార్యదర్శిగా కొండా ప్రవీణ్‌కుమార్, అసోసియేషన్ అధ్యక్షులుగా ఎం.పోశెట్టి, కార్యదర్శిగా సంజీవ్, మహిళా ఉపాధ్యక్షురాలిగా సరళలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

ఇంటర్వ్యూ

ప్రజలు పోలీసులకు సహకరించాలి



ఎస్ఐ చంద్రశేఖర్

ఆంధ్రజ్యోతి: నేరాలను ఆరికట్టేందుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు..?

ఎస్ఐ: నేరాల ఆరికట్టేందుకు గస్తీలు నిర్వహిస్తున్నాం. న్యాయ విజ్ఞాన సదస్సులు ఏర్పాటు చేసి చట్టాలపై అవగాహన కల్పిస్తున్నాం. వెహికిల్ చెకింగ్‌లు నిర్వహిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఇటీవల జరిగిన దొంగతనాలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు..?

ఎస్ఐ: మహారాష్ట్రకు చెందన ముఠా అయి ఉంటుంది. ఉహించని రీతిలో దారిదోపిడి చేస్తున్నారు. పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాం. దొంగలను త్వరలో పట్టుకుంటాం. ఇప్పటికే ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసి, గాలింపు చర్యలు చేపడుతున్నాం.

ఆంధ్రజ్యోతి: ఈ పరిస్థితుల్లో ప్రజలకు ఎలాంటి సూచనలు ఇస్తున్నారు..?

ఎస్ఐ: ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. దొంగలు పగలు గ్రామాల్లో సంచరిస్తున్నారు. అనుమాస్పందంగా తిరుగుతూ కనిపించిన వారి సమాచారాన్ని 9440900671 కు అందించాలి. ఉరికి వెళ్లేవారు తాళాలు వేసి పక్కింటి వారికి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి

ఆంధ్రజ్యోతి: శాంతి సామరస్యాలకు కాపాడేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

ఎస్ఐ: గ్రామాల్లో పండలప్పుడు శాంతి కమిటీల ద్వారా శాంతి సమావేశాలు నిర్వహిస్తున్నాం. కుల మతాలకతీతంగా ఒకరి పండుగలకు ఒకరు సహకరించాలని సూచిస్తున్నాం.

-భైంసా రూరల్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పిల్లల విద్యా విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విదేశీ ప్రయాణాల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): గృహరుణాలు మంజూరవుతాయి. సమావేశాలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా వుంటుంది. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ రంగానికి చెందిన వారికి ముఖ్య సమాచారం అందుతుంది. ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రణాళిక లోపించడం వల్ల ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పుతాయి. విద్య, కళలు, న్యాయ, బోధన, రక్షణ రంగాల వారికి కొంత వరకు ఆర్థికంగా ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ఆస్పత్రి ఖర్చులు అంచనాలు మించుతాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై దృష్టి సారిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. గతం నెమరవేసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, వేడుకల్లో ప్రముఖులను కలుసుకుంటారు. శ్రీవారు, శ్రీమతితో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ప్రత్యర్థులపై ఒక కన్నేసి ఉంచాలి. భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆస్పత్రులు, హోటల్, కేటరింగ్ రంగాలకు చెందిన వారు ఆర్థిక విషయాల్లో నిదానం పాటించాలి. సహోద్యోగులతో ఆర్థిక విషయాలో చర్చలు వస్తాయి. వృత్తిపరమైన సమావేశాలు, శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి విద్యా కోర్సుల్లో చేరేందుకు పెద్దల సహకారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. సృజనాత్మక ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చిన్నారులు, ప్రియతముల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కుటుంబ వ్యవహారాల్లో అంచనాలు తప్పే అవకాశం వుంది. బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కుటుంబ సభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సమావేశాలు ఫలిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విలువైన పత్రాలు అందుకుంటారు. నిధుల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు, ప్రయాణాలు ఫలిస్తాయి.ఆర్థిక విషయాల్లో సోదరీసోదరుల సహకారం అందుకుంటారు. సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో ఆచితూచి వ్యవహరించాలి. శ్రీవారు, శ్రీమతి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారు లక్ష్య సాధన కోసం అధికంగా శ్రమించాలి. ఆహార నియమాలు పాటిస్తారు. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనపై దృష్టి కేంద్రీకరిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

'అభ్యసనాభివృద్ధికి త్రీఆర్స్ దోహదం'

దండేపల్లి: విద్యార్థుల్లో అభ్యసనాభివృద్ధికి త్రీఆర్స్ ఎంతో దోహదపడుతాయని, దానిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా మానిటరింగ్ బృందం సభ్యులు పత్తి సత్తయ్య, నీలదేవి, ఆనందర్‌రావులు ఉపాధ్యాయులకు సూచించారు. త్రీఆర్స్, అభ్యాసనాభివృద్ధి (ఎల్ఈపి) కార్యక్రమంపై గురువారం దండేపల్లి మండలం ద్వారక, తాళ్లపేట ఉన్నత పాఠశాలలను సందర్శించి పాఠశాలలో జరుగుతున్న త్రీఆర్స్ కార్యక్రమ తీరును తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో అభ్యసనాన్ని అభివృద్ధి చేసేందుకు త్రీఆర్స్ కార్యక్రమాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. త్రీఆర్స్ ద్వారా విద్యార్థులకు చదవడం, రాయడం, గణితం ప్రతి విద్యార్థికి నేర్పించాలన్నారు. 60 రోజుల పాటు త్రీఆర్స్‌పై ఉపాధ్యాయులందరు సమిష్టిగా కృషి చేస్తేనే మంచి ఫలితం ఉంటుందన్నారు. ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు విద్యార్థులను ప్రత్యేక జట్టుగా విభజించి వారిలో అభ్యసనం పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్ ఎలా చదువుతున్నారు, కూడిక, తీసివేత, గుణకారం, భాగాహారం తదితర సామర్థ్యాలను పరీక్షించారు. ఉపాధ్యాయుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దత్తుమూర్తి, మంద మల్లయ్య ఉన్నారు.



తాళ్లపేట ఉన్నత పాఠశాలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా మానిటరింగ్ బృందం సభ్యులు

కాసిపేట మండలంలో..

కాసిపేట: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించేందుకు జిల్లా మానిటరింగ్ టీం గురువారం కాసిపేట మండలంలో పర్యటించింది. ఇందులో భాగంగా కాసిపేట కస్తూర్బా పాఠశాల, రేగుల గూడెం ఆశ్రమ పాఠశాలతో పాటు కోమటిచేను పాఠశాలలను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించారు. ఈసందర్భంగా జిల్లా పరిశీలకుల బృందం జీ.హనుమాన్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించడంపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలన్నారు. విద్యార్థులు చదవడం, రాయడం, అర్థిమెటిక్ సామర్థ్యంపై పరీక్షలు నిర్వహించి పరిశీలిస్తామన్నారు. ఈ నివేదికలను జిల్లా ఉన్నతాధికారులకు పంపిస్తామని పేర్కొన్నారు.

దీని ఆధారంగానే వార్షిక ప్రణాళికలను తయారు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఈవో దామోదర్, ఉపాధ్యా యులు అరవింద్ కుమార్, ఇబ్రహీం, రాంమోహన్‌రావు, సీఆర్‌పీలు రమేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి'



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి

తాండూర్: గ్రామ స్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి సూచించారు. గురువారం తాండూర్ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు పాగిడి చిరంజీవి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో టీఆర్‌ఎస్ పార్టీ విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు సూచించారు. తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. 58, 59 జీవోల కింద ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలని, రేచిని రోడ్ రైల్వే స్టేషన్‌లో ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని, ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు పుల్లం తిరుపతి, మండల నాయకులు శేషగిరి, మల్లయ్య, సుధీర్‌గౌడ్, హనుమంతరావు, వెంకటేష్, నాగయ్య, రాజేంద్రప్రసాద్, మల్లేష్, శ్రీనివాస్, హరీష్ పాల్గొన్నారు.

19న ఉత్తమ ఫొటోల పోటీలు

మంచిర్యాల టౌన్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 19న గర్మిళ్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఫొటో గ్రఫీల పోటీలు నిర్వహిస్తున్నట్లు క్లబ్ జోన్ చైర్ పర్సన్ వొల్లాల సత్యయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు తాము తీసిన ఫొటోలు సందేశ పూర్వకం, సామాజిక నేపథ్యం, గిరిజన జాతరలు, బోనాలు, బతుకమ్మ పండుగ, రమణీయ దృశ్యాలు, స్వచ్ఛ భారత్‌తో కూడినవి ఈ నెల 17లోపు పంపాలని కోరారు. విజేతలకు బహుమతులు ప్రధాన చేయనున్నట్లు ఆయన తెలిపారు. వివరాలకు 9849113699 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

కళాశాలల బంద్ విజయవంతం

మంచిర్యాల టౌన్: విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువారం ఇచ్చిన కళాశాలల బంద్ మంచిర్యాలలో విజయవంతం అయింది. జిల్లా కేంద్రంలోని ప్రైవేటు కళాశాలలు స్వచ్ఛందంగా బంద్ పాటించగా ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లోకి ఏబీవీపీ నాయకులు వెళ్లి తరగతులను బహిష్కరించి విద్యార్థులను బయటకి పంపించివేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కన్వీనర్ బొలిశెట్టి అశ్విన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నియంతలా వ్యవహరిస్తోందని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని శాంతియుతంగా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులను అరెస్టు చేయడం సిగ్గు చేటన్నారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటోందని ఈ సందర్భంగా వారు విమర్శించారు. ఇప్పటికైనా విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి ఇసారపు సాయికృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రశాంత్‌బాబు, జోనల్ ఇంచార్జి వంశీ, నాయకులు కృష్ణ, సాయి, చందు తదితరులు పాల్గొన్నారు.



మంచిర్యాలలో తరగతులు బహిష్కరించి బయటకు వస్తున్న విద్యార్థులు

మ్యూజియం సిబ్బంది ఎంపికకు నేడు ఇంటర్వ్యూలు

ఆసిఫాబాద్‌రూరల్: కెరమెరి మండలం జోడేఘాట్‌లోని కుమరం భీం స్మృతి చిహ్నం, మ్యూజియం నిర్వహణ ఉద్యోగాల నియామకానికి శుక్రవారం ఉదయం 11 గంటలకు ఐటీడీఏ లోని కుమరం భీం కాంప్లెక్స్‌లోని పీఎంఆర్‌సీ భవనంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి కృష్ణనాయక్ అన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అన్ని ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని ఆయన సూచించారు.

సీఎం సభ రూటులో 'ఆర్టీసీ'

● ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు

పోచంపాడ్‌లో గురువారం నిర్వహించిన ముఖ్యమంత్రి సభకు ఆర్టీసీ బస్సులను ఎక్కువ సంఖ్యలో కేటాయించారు. మొత్తం 130 బస్సులకు గాను 100కు పైగా సీఎం బహిరంగ సభకు తరలివెళ్లాయి. దీంతో ఆర్టీసీ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారు. కొద్దిపాటి బస్సులు నడపడంతో బస్టాండ్‌లో ప్రయాణికులు బస్సుల్లో సీట్ల కోసం పోటీపడ్డారు. సీఎం సభ సందర్భంగా గ్రామీణ ప్రాంతాలకు బస్సులు రద్దు చేసినట్లు స్టేషన్‌లో పోస్టర్ అతికించారు.

(ఆంధ్రజ్యోతి, నిర్మల్ ఫొటోగ్రాఫర్)



నిజామాబాద్‌లో బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు



భూమిపూజ అనంతరం గునపంతో తవ్వుతున్న సీఎం

నిర్మల్‌లోనే పునరుజ్జీవం పోసుకుంది

● 1996లో ఎస్సారెస్పీని సందర్శించి బాధ పడ్డాను ● బాసరకు లాంచీలు నడపవచ్చు: సీఎం

(ఆంధ్రజ్యోతి, నిర్మల్)

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవం పథకానికి సంబంధించిన ఆలోచన నిర్మల్‌లోనే జీవం పోసుకుందని, 1996లో తాను ప్రాజెక్టును సందర్శించినపుడు ఆంధ్ర పాలకులు ప్రాజెక్టుకు చేసిన అన్యాయాన్ని కళ్లారా చూసి చలించి పోయాయని ముఖ్యమంత్రి కేసీఆర్ వెల్లడించారు. గురువారం పోచంపాడ్‌లో ప్రాజెక్టు పునరుజ్జీవ పథకానికి భూమి పూజ చేసిన అనంతరం జరిగిన బహిరంగ సభలో అప్పటి ఆంధ్ర పాలకులు తెలంగాణకు ముఖ్యంగా ఎస్సారెస్పీకి చేసిన అన్యాయాన్ని పూసగుచ్చినట్టు వివరించారు. అప్పట్లో నిర్మల్‌లో జరిగిన అసెంబ్లీ ఉప ఎన్నికలకు తాను, ఎంపీ గుత్తా సుఖేందర్ రెడ్డి ఇంచార్జీలుగా వచ్చామన్నారు. ఆసమయంలోనే తాను ప్రస్తుత జడ్పీచైర్ పర్సన్ భర్త సత్యనారాయణ గౌడ్‌తో కలిసి ఎస్సారెస్పీని సందర్శించానని చెప్పారు. ఎస్సారెస్పీ తుప్పు పట్టిన గేట్లతోనూ ప్రాజెక్టు రోడ్ల పై పెద్ద పెద్ద గుంతలు, శిథిలావస్థకు చేరిన కాలువలతో కళా విహీనంగా ఉండడం కళ్లకు నీళ్లు తెప్పించిందన్నారు. అప్పుడే తాను సత్యనారాయణ గౌడ్‌తోను, ఎంపీ సుఖేందర్ రెడ్డితోను ఎస్సారెస్పీపై అప్పటి ఆంధ్ర పాలకుల వివక్షను వివరించి దీనికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతోనే ఈ వివక్ష తొలగిపోతుందన్నారు. తాను ఆనాడు చేసిన ఆలోచన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ఫలించిందన్నారు. ఇందులో భాగంగానే ఎస్సారెస్పీ పునరుజ్జీవం పథకానికి రూపకల్పన చేసినట్టు సీఎం స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంతో నే ఇది సాధ్యమైందన్నారు. ఈ బృహత్తర పథకం అమలు చేస్తున్న భాగ్యం తనకు దక్కిందని, దీంతో తన జన్మ ధన్యమైందన్నారు. పునరుజ్జీవ పథకంలో ప్రాజెక్టు చివరి భూములకు సాగునీరు అందుతుందన్నారు. 200 కిలో మీటర్లకు పైగా గోదావరి నదిలో మూడు కాలాల పాటు పుష్కలంగా నీరు ఉంటుందన్నారు. దీంతో బాసర వరకు గోదావరి నదిలో లాంచీలు ఏర్పాటు చేస్తామని, దీంతో రవాణా రంగమే కాకుండా టూరిజం కూడా అభివృద్ధి అవుతుందన్నారు. కాగా ఈ పునరుజ్జీవ పథకం వచ్చే జూలై కల్లా పూర్తవుతుందని పేర్కొన్నారు. నిర్మల్ జిల్లాను సస్యశ్యామలం చేస్తామని వివరించారు. ఆదిలాబాద్ దక్షిణ భాగం, కరీంనగర్ ఉత్తర భాగమంతా జీవధార ప్రవహిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో సాగునీటి ప్రాజెక్టులు చేపడుతుంటే కాంగ్రెస్ పార్టీ కోర్టుల్లో కేసులు వేస్తూ తన నిజరూపాన్ని వెల్లగక్కుతుంటున్నారు. కాంగ్రెస్, టీడీపీలు తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశాయని ధ్వజమెత్తారు. మహిళలందరికీ వడ్డీ లేని రుణాలు చెల్లించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ఎమ్మెల్యేలు రేఖా శ్యాం నాయక్, విఠల్ రెడ్డిలతో పాటు ఢిల్లీలో టీఆర్ఎస్ అధికారి ప్రతినిధి వేణుగోపాల చారి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, నిర్మల్ మున్సిపల్ చైర్ పర్సన్ అప్పాల గణేష్ చక్రవర్తి, టీఆర్ఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరిరావు, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, నాయకులు పాకాల రాంచందర్, ముడారపు గంగాధర్, రాం కిషన్ రెడ్డి, విలాస్ గాదేవార్, తదితరులున్నారు.

నిర్మల్ నుంచే ఉద్యమ ప్రస్థానానికి శ్రీకారం

సీఎం సభలో నిర్మల్‌కు ప్రాధాన్యం

(ఆంధ్రజ్యోతి, నిర్మల్)

పోచంపాడ్‌లో గురువారం జరిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభలో నిర్మల్ జిల్లా పేరు హైలెట్‌గా నిలిచింది. ముఖ్యమంత్రి పదే పదే నిర్మల్ పేరెత్తుతూ అధిక ప్రాధాన్యత కల్పించారు. నిర్మల్ నుంచే తన ఉద్యమ ప్రస్థానానికి శ్రీకారం జరిగిందని, ఇదే సందర్భంగా పునరుజ్జీవం యోచన తట్టిందన్నారు. అలాగే ఆదిలాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శోభారాణి భర్త సత్యనారాయణ పేరు హైలెట్ చేస్తూ సీఎం తన ప్రసంగంలోని ముఖ్య అంశాలను వివరించడం గమనార్హం. తెలంగాణ రాష్ట్రం సాధ్యమేనా. 'మన ప్రాజెక్టులు అభివృద్ధి జరుగుతుందా' అని తనను ఆనాడే సత్యనారాయణ గౌడ్ అడిగారన్నారు. అయితే ప్రత్యేక ఉద్యమంతో రాష్ట్రం ఏర్పడితేనే ఇది సాధ్యమవుతుందని, భవిష్యత్‌లో ఇది తప్పక జరుగుతుందని స్పష్టం చేశానన్నారు. అనుకున్నట్లుగానే రాష్ట్రం ఏర్పడిందని, అలాగే ప్రాజెక్టుల ఆధునీకరణలు జరుగుతున్నాయన్నారు. ఇదిలా ఉండగా పునరుజ్జీవం పనులకు శంకుస్థాపన సందర్భంగా అలాగే బహిరంగ సభ సందర్భంగా మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అంతా తానై వ్యవహరించడం విశేషం. అల్లోలకు మిగతా మంత్రులు, అధికారులు కూడా అధిక ప్రాధాన్యతనివ్వడం, అన్నిట్లో ఆయన ముందుండి నిలవడం అందరిని ఆకర్షించింది. మంత్రి హరీష్‌రావు మొదటి నుంచి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని ముందుంచి కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలాగే సీఎం కేసీఆర్ ఉదయం నుంచి సభ ముగిసే వరకు మంత్రి అల్లోలకు అధిక ప్రాధాన్యతనివ్వడం గమనార్హం. తన ప్రసంగంలో కూడా సీఎం కేసీఆర్ మంత్రి అల్లోలను పేర్కొంటూ మాట్లాడడం అందరి దృష్టిని ఆకర్షించింది. నిర్మల్ జిల్లాను సస్యశ్యామలం చేస్తామంటూ సీఎం పదే పదే చెప్పడం సభలో ఆయన నిర్మల్ ప్రత్యేకతను చాటినట్లయిందని పేర్కొంటున్నారు.

సీఎం సభకు మోకాళ్లపై నడిచి వెళ్లిన కూచన్‌పల్లి వాసి

సోన్: నిజామాబాద్ జిల్లా పోచంపాడ్‌లో గురువారం జరిగిన సీఎం కేసీఆర్ సభకు కూచన్‌పల్లి గ్రామానికి చెందిన దంత మల్లు మోకాళ్లపై నడుచుకుంటూ వెళ్లాడు. ఆయనకు గ్రామ గ్రామాన ఘన స్వాగతం పలికారు. సీఎం కేసీఆర్ శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు పునరుజ్జీవం కల్పిస్తున్న సందర్భంగా ఆయన కళ నెరవేరాలని కోరుకుంటూ మోకాళ్లపై నడిచే యాత్రను ప్రారంభించానని మల్లు తెలిపారు.

సరస్వతీ సన్నిధిలో వర్గపోరు

● మంటగలుస్తున్న ఆలయ ప్రతిష్ఠ ● గ్రూపులకు రాజకీయ నాయకుల అండదండలు

బాసర: సరస్వతీ పుణ్యక్షేత్రం వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతోంది. దేవాదాయ శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోని బాసర ఆలయం నిత్యం ఏదో ఒక వివాదంతో వార్తల్లో కెక్కుతుంది. ఇందుకు దేవస్థానంలో పండితులు, ఉద్యోగుల మధ్య ఉన్న వర్గపోరే కారణమని తెలుస్తోంది. ప్రశాంతతకు, ఆధ్యాత్మికతకు నిలయంగా ఉండాల్సిన దేవాలయం నిత్యం ఏదో ఒక ఘటనలో రచ్చకెక్కుతుంది. ఇటీవలే పండితులు అమ్మవారికి ఆలస్యంగా నైవేద్యం సమర్పించడం, ప్రైవేటుగా అక్షర శ్రీకార పూజలు నిర్వహించిన ఘటనలతో ఆలయ పండితులు, ఉద్యోగుల మధ్య వర్గపోరు తారా స్థాయికి చేరాయి. ప్రతిపక్ష, అధికారపక్ష పార్టీల వైపు గ్రూపులుగా విడిపోయి రచ్చచేస్తున్నాయి. దీంతో భక్తుల మనోభావాలు దెబ్బతినే పరిస్థితులు నెలకొంటున్నాయి.

● ఆలయంలో వర్గాలు.. రాజకీయ అండదండలు

దేవస్థాన పండితుల మధ్య మూడు గ్రూపులు, ఆలయ ఉద్యోగుల్లో రెండు గ్రూపులు ఉన్నట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇక్కడికి వచ్చిన అధికారులు సైతం ఆయా గ్రూపులను పెంచి పోషించడంతో మూడు గ్రూపులు ఆరు వివాదాలు అన్న చందంగా మారింది. ఇక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు, పండితులందరూ స్థానికులే కావడంతో ఆయా పార్టీల నాయకులు గ్రూపులకు వెనుక ఉండి మద్దతు పలుకుతున్నారు. ఆలయంలో పని చేసే వారికి అను కూలంగా స్థానిక వివిధ పార్టీల నాయకులు మీడియా సమావేశాలు ఏర్పాటుచేసి మద్దతు తెలిపిన సంఘటనలు ఉన్నాయి. దీనిని బట్టి బాసర ఆలయంలో రాజకీయ జోక్యం ఎంతవరకు ఉందో అర్థమవుతుంది. పరోక్షంగా స్థానిక నాయకులు కూడా ఆలయంలో చోటు చేసు కుంటున్న పరిస్థితికి కారణం అవుతున్నారు.

● గాడి తప్పిన ఆలయ పాలన


ఆలయంలో పరిపాలన అదుపు తప్పిందనే వాదనలు వినిపిస్తున్నాయి. పాలనపై అధికారులు పట్టు కోల్పోయారని ఆలయ ప్రాంగణం నుంచి ఒక విగ్రహం తీసుకెళ్లిన వారం రోజులకు గుర్తించడం దేనికి సంకేతమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్ మధుసూదనాచారి, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆలయ సందర్శన సమయంలో ఆలయాధికారులు అక్కడే ఉన్నప్పటికీ పండితులు అమ్మవారికి ఆలస్యంగా నైవేద్యం సమర్పించారు. కింది స్థాయిలో పనిచేసేవారు తప్పుచేస్తే వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకుంటున్న ఆలయ అధికారులు పెద్దవారు, పండితుల విషయంలో చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఆలయంలో భక్తులకు కల్పించే మౌలిక సదుపాయాల గురించి భక్తులు పెదవి విరుస్తున్నారు. ఆలయంలో లభించే లడ్డు ప్రసాదంలో కూడా నాణ్యత దెబ్బతిందని భక్తులు ఆరోపిస్తున్నారు.

హైకోర్టును ఆశ్రయించిన ఆలయ అధికారులు

గురువారం బాసర ఆలయ అధికారులు హైకోర్టును ఆశ్రయించినట్టు సమాచారం. ఈ వ్యవహారంలో సస్పెన్షన్‌కు గురైన ఇద్దరు పండితులు హైకోర్టు వెళ్లే యోచనలో ఉన్నందున ముందు జాగ్రత్తగా దేవస్థాన అధికారులు హైకోర్టును ఆశ్రయించినట్లు తెలుస్తోంది. ఒకవేళ అలాంటి పరిస్థితి ఏర్పడితే తమ వాదనలు విన్న తరువాతే తదుపరి నిర్ణయం తీసుకోవాలని దేవస్థానం అధికారులు హైకోర్టుకు విన్నవించినట్లుగా సమాచారం.

ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది


● ప్రవీణ్, స్థానిక యువకుడు



సరస్వతీ ఆలయాన్ని అభివృద్ధి చేయాలి. కానీ భక్తుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించడం దారుణం. అవినీతి కూపంలో కూరుకుపోయిన దేవస్థానంలో ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. చిన్నారుల భవిష్యత్ కోసం అక్షరాభ్యాస నమ్మకాన్ని కోల్పోనీయద్దన్నారు.

మంత్రి ఇలాకాలోనే ఇలా ఉంటే.. ఎలా?

● సాయినాథ్, బాసర గ్రామస్థుడు



మంత్రి అల్లోల ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోని సరస్వతీ పుణ్యక్షేత్రంలో నిర్లక్ష్యం చోటుచేసుకుంటోంది. ఆలయ ప్రతిష్ట దెబ్బతినే విధంగా వ్యవహరించే వారిపై కఠినచర్యలు తీసుకోవాలి. భవిష్యత్‌లో ఎలాంటి ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి.

పాత ప్రాజెక్టులకే కేసీఆర్ పూజలు

● కనిపించని కొత్త పరిశ్రమలు : మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్

ఆదిలాబాద్‌టౌన్: సీఎం కేసీఆర్ ప్రజలకు మాయమాటలు చెబుతూ పాత ప్రాజెక్టులకే కొత్త ప్రాజెక్టులంటూ పూజలు చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, బెల్లంపెల్లి మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్ అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన స్థానిక ఆర్అండ్‌బీ విశ్రాంతి భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ అవలం బిస్తున్న విధానాలను ఎండగట్టారు. నిజామాబాద్, నిర్మల్ జిల్లాలో ప్రాజెక్టులకు మహర్దశ అంటూ ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారని ఆరోపించారు. గతంలో మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నిర్మించిన ప్రాజెక్టులే నేటికి రైతులకు నీరందిస్తున్నాయన్నారు. గడిచిన మూడు సంవత్సరాలలో సీఎం కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టులెక్కడా నీటిని అందించలేదన్నారు. అన్ని రాష్ట్రాల్లో దళితులపై, రైతులపై దాడులు జరుగుతున్నాయని, వాటిపైన దృష్టి సారించని సీఎం కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా కోటి ఎకరాలకు నీరందించే విధంగా ప్రాజెక్టులు నిర్మిస్తానని ప్రజలను నమ్మిస్తున్నారని ఎద్దేవ చేశారు. మూడు సంవత్సరాల పాలన ముగిసిపోయిందని, మిగిలిన సంవత్సర కాలంలో ప్రాజెక్టులు ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. టీఆర్ఎస్ అధికారంలోకి వస్తే కొత్త పరిశ్రమలు స్థాపిస్తానని చెప్పినా వాటికి అతీగతి లేకపోగా ఉన్న పరిశ్రమలే మూతపడ్డాయని విమర్శించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మూతపడిన సీసీఐ, సిర్పూర్ పేపర్ మిల్లును పునఃప్రారంభించాలని డిమాండ్‌చేశారు. అటు ఉమ్మడి జిల్లాలో వర్షాలు లేక వేసిన పంటలు రైతులకు చేతి అందకుండా పోయే పరిస్థితి ఏర్పడిందని ఇప్పటికైనా రైతు సమస్యలను ఆలకించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముడుపు నళినీ రెడ్డి, ఎస్. విలాస్, జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా నాయకులు శ్రీనివాస్ యాదవ్, రాములు, తదితరులున్నారు.



మాట్లాడుతున్న గుండా మల్లేష్

'డబుల్ బెడ్‌రూంలను నిర్మాణాలను వేగవంతం చేయాలి'

నిర్మల్‌రూరల్: తెలంగాణ రాష్ట్ర డబుల్ బెడ్‌రూం చైర్మన్ భూమారెడ్డి గురువారం మండలంలోని ఎల్లపెల్లి గ్రామంలో పర్యటించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూంలను ఆయన పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించాలని ఆయన కాంట్రాక్టర్‌కు సూచించారు. నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కిషన్ రావు, సూర్య చంద్రరావు, రాథోడ్, నర్సయ్య, కాంట్రాక్టర్ లక్కడి జగన్‌మోహన్‌రెడ్డి తదితరులున్నారు.

లక్ష్మణచాంద: తెలంగాణ రాష్ట్ర డబుల్ బెడ్‌రూం చైర్మన్ భూమారెడ్డి గురువారం మండలంలోని నర్సాపూర్(జి)లో పర్యటించారు. ఈ గ్రామానికి ఇటీవలే డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరైయ్యాయి. వాటి నిర్మాణానికి సంబంధించిన స్థల పరిశీలన చేశారు. అలాగే ఈ పథకం అమలుకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిషన్‌రావు, ఎంపీపీ గుజ్జారి కౌసల్య గణేష్, సర్పంచ్ రాజేశ్వర్, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఎండుతున్న రైతుల ఆశలు

● నెల రోజులుగా ముఖం చాటేసిన వర్షాలు ● కీలక దశలో తేమ లేక రాలుతున్న పూత ● ఎండి పోతున్న సోయా..ఊరిస్తున్న మబ్బులు

భైంసారూరల్: అప్పుల ఏటికి ఎదురీదుతూ కోటి ఆశలతో ఖరీఫ్ సాగు చేస్తున్న రైతుకు మళ్లీ వరుణదేవుడు కష్టాలను మిగిలిస్తున్నాడు. నోట్ల రద్దుతో ఆర్థిక ఇబ్బందుల మధ్య అప్పులు, ఆరువులు తెచ్చి పంటలు సాగు చేశారు. ఆరంభంలో ఆశా జనకంగా కురిసిన వర్షాలు ఇప్పుడు పూర్తిగా ముఖం చాటేసాయి. మొదట్లో జూన్ మాసంలో వర్షాలు పడక రైతులు 15రోజుల్లో 75 విస్తీర్ణంలో వివిధ రకాల విత్తనాలు విత్తారు. మళ్లీ 15, 20 రోజుల వరకు వర్షాలు ఎక్కడ పడితే అక్కడ నామ మాత్రంగా కురిసాయి. దీంతో రైతుల్లో ఒక పక్క ఆశలు చిగురిస్తూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో మరో 25 శాతం విస్తీర్ణంలో రైతులు పంటలకు వేయడం పూర్తి చేశారు. చెరువుల, బోర్ల కింద 15 శాతం విస్తీర్ణంలో రైతులు వరి సాగు చేసేందుకు నార్లు వేశారు. అయితే వర్షాలు పూర్తి స్థాయిలో కురవక పోవడంతో చాలి చాలని వర్షాల వల్ల చెరువులు, కుంటల్లో ఆశించిన స్థాయిలో నీరు రాక పోగా కొన్నింటిలో చుక్క నీరు కూడా లేదు. ఏ చెరువులో వరి సాగుకు సరి పోయేంత నీరు ఈ ప్రాంతంలోని బోర్లలో సైతం భూగర్భ జలాలు అడుగంటి వట్టి పోయాయి. దీంతో బోరుబావులు మోరాయిస్తున్నాయి.

ఎండుతున్న సోయా..

భైంసా మండలంలోని సోయా పంట గత 15 రోజులుగా వాడి పోతుంది. దాదాపు 64 శాతం మేర సోయా పంట ఎండి పోయింది. ఒప్పుడు వర్షాలు కురిసిన ఆ పంటకు లాభం లేదని రైతులు అంటున్నారు. తిమ్మాపూర్, బాబుల్‌గాం, పెండ్‌పల్లి చుచుంద్ సిరాల, ఇలేగాం, దేగాం బడ్‌గాం, గుండేగాం, గ్రామ శివారులో ఆంధ్రజ్యోతి క్షేత్రస్థాయి పరిశీలనలో అగుపించాయి. ఇదే పరిస్థితి మండలం అంతటా ఉందని తెలుస్తుంది. ఎర్ర నెలలు, గుట్ట భూముల్లో సోయా పంటపై రైతుల్లో ఆశలు అవిరయ్యాయి. నల్ల రేగడి భూముల్లో 65 శాతానికి పైగా ఎకరాకు రూ. 10 వేల ఖర్చు చేశారు. మండలంలో 15 ఎకరాల్లో సోయా పంటను సాగుచేశారు.


మంత్రికి ఎండి పోయిన పంటను చూపుతున్న దృశ్యం


ఎండుతున్న సోయా పంటను చూపుతున్నరైతు


బాబుల్‌గాంలో వాడిపోతున్న సోయా

ముఖం చాటేసిన వరుణుడు..

జూన్ మాసంలోనే ప్రారంభమైన వర్షాలు వారం రోజుల పాటు ఆశలు రేకెత్తించాయి. భైంసా మండలంలో జూన్ 16న 74.4 ఎంఎం వర్షం కురవగా అదే అతి పెద్ద వర్షమని చెప్పవచ్చు. మరుసటి రోజు నుంచి జూన్ 26 వరకు వర్షం జాడ లేకుండా పోయింది. 26 నుంచి 28వరకు 3 రోజులు వరుసగా 2, 10, 12మీ.మీల వర్షం పాతం నమోదైంది. ఆనంతరం జూలై 11న 23 మీ.మీ వర్షాపాతం, జూలై 21 వరకు 2 నుంచి 11 మీ.మీ వరకు వర్షం కురిసింది. అప్పటి నుంచి అడపాదడప ఒకటి రెండు మీ.మీ వర్షాపాతం నమోదైంది. ఈ వర్షంలో పంటలకు ఎలాంటి లాభం లేదు. గాలిలో తేమ శాతంతోనే పంటలు బతికి ఉన్నాయని రైతు అంటున్నారు. గత ఏడాది జూన్ మాసంలో 653.2 మీ.మీ జూలైలో 452.4 మీ.మీల వర్షా పాతం నమోదైంది. దీంతో పోల్చితే 20-25 శాతం వర్షా పాతం మాత్రమే నమోదైంది. దీంతో సోయా పంట 60 శాతం వరకు సుమారు 9వేల ఎకరాలను వరకు ఎండి పోయినట్లు రైతులు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణ లోని వివిధ జిల్లాల్లో అల్పపీడనం, ఋుత పవనాల వల్ల భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ భైంసా డివిజన్‌లో పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా ఉంది. కారు మబ్బులు కమ్ముంకుటున్నా చుక్క రాలడం లేదు. గత రెండు రోజుల్లో రాష్ట్రమంతటా విస్తారంగా వర్షం కురిసిన ఇక్కడ మాత్రం ఎండలు, మబ్బులు తప్ప చినుకు రాలలేదు. దీంతో ఇక్కడ పూర్తిగా కరువు ఛాయలు అలుముకున్నాయి. ఈనెల 7వ తేదీన భైంసాలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశానికి హాజరైన రెవెన్యూ మంత్రి ఈటెల రాజేందర్, గృహ, న్యాయ శాఖ మంత్రి ఇంద్రకరణరెడ్డిలకు కార్యకర్తలు ఇక్కడి పరిస్థితి వివరించారు. ఎండి పోతున్న సోయా పంటను తెచ్చి సమావేశంలో చూపారు. భైంసా డివిజన్‌ను కరువుగా ప్రకటించాలని కోరారు.

ఎండిన సోయా పంటను పరిశీలించిన అధికారులు

భైంసా రూరల్: మండలంలోని ఆయా వ్యవసాయ క్లస్టర్లలో వ్యవసాయ విస్తర్ణ అధికారులు వర్షా భావంతో ఎం డి పోయిన సోయా పంట క్షేత్రాలను పరిశీలించారు. వ ర్షం లేని కారణంగా ఎండతున్న పంటలకు చీడపీడలు ఆ శించడంతో పంటలు క్షీణించిపోతున్నాయి. ఇలా కావడాని కి వర్షాభావ పరిస్థితులే కారణమని వ్యవసాయ అధికారు లు పేర్కొంటున్నారు. మండలంలోని పెండ్‌పల్లి గ్రామ శి వారులో ఏఈవో శ్రీనివాస్‌గౌడ్ భైంసా శివారులో అశోక్‌లు ఎండిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు లు ప్రభుత్వ పరంగా తమకు ఆదుకునే చర్యలు చేపట్టాలని కోరారు.


పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

ప్రశ్నార్థకంగా మారిన డీలర్ల భవిష్యత్తు

● పంపిణీ సరుకులు కుదించడంతో డీలర్లకు తగ్గిన కమీషన్లు

కుభీర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విధానాల వల్ల ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్వీర్యమవుతుంది. రేషన్ షాపుల పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న డీలర్ల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. దీంతో డీలర్లు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించే వరకు డీడీలు తీయమని చెబుతున్నారు. గతంలో రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం 9రకాల వస్తువులు పంపిణీ చేసింది. అయితే ప్రస్తుతం 3రకాల సరుకులకు కుదించడంతో డీలర్లు ఉపాధి కోల్పోతున్న పరిస్థితి నేలకొంది. సరుకుల పంపిణీపై వచ్చిన కమీషన్‌తో డీలర్లకు జీవనం గడిచేది. సరుకుల కుదింపుతో వచ్చే కమీషన్లు తగ్గి పోయి. రేషన్ షాపుల నిర్వాహణ భారంగా మారుతుందని ఈసందర్భంగా డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారంలోకి వస్తే అన్ని రకాల నిత్యవసర వస్తువులను అందిస్తామన్న ప్రభుత్వం నేడు డీలర్ల పట్ల వివక్షత చూపుతుందని డీలర్లు వాపోతున్నారు. కేంద్ర ఆహార భద్రతా చట్టానికి రాష్ట్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని వారు విమర్శిస్తున్నారు. దీంతో రేషన్ దుకాణాల నిర్వాహణ భారంగా మారిందని ఆవేదన చెందుతున్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం 9 రకాల నిత్వవసర సరుకులు పంపిణీ చేసేది. రేషన్ షాపు నిర్వాహణ ద్వారా వచ్చిన ఆదాయం ఖర్చుతో పోలిస్తే ప్రతి నెల సుమారు రూ. 3 వేలకు పైగా ఒక్కో డీలరు నష్ట పోతున్నారని డీలర్లు వాపోతున్నారు. రేషన్ షాపు డీలర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.25వేలు వర్తింప వారు చేయాలని కోరుతున్నారు.


రేషన్ షాపులో సరుకులిస్తున్న దృశ్యం

విద్యాసంస్థల బంద్ విజయవంతం

నిర్మల్‌కల్చరల్: ఏబీవీపీ నిర్మల్ జిల్లా శాఖ ఇచ్చిన విద్యా సంస్థల బంద్ పిలుపులో భాగంగా నిర్మల్ జిల్లా కేంద్రంతో పాటు ఖానాపూర్, కడెం, భైంసా ప్రాంతాల్లో విద్యా సంస్థలు బంద్ పాటించాయి. విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలంటూ బుధవారం బంద్ పాటించగా విద్యార్థులను క లెక్టర్ కార్యాలయంలోకి అనుమతించక పోవడంతో పాటు వారి పట్ల పోలీసులు అనుసరించిన తీరు పట్ల గురువారం కళాశాలలు బంద్ పాటించాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని ప్రైవేట్ ప్రభుత్వ కళాశాలలు ఎక్కువ సంఖ్యలో బంద్‌లో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ వెంకటేశ్‌రాజు కుమార్, అఖిల, నితిన్, అఫ్రోజ్‌లు పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో..

ఖానాపూర్: మండల కేంద్రంలో గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కళాశాలల బంద్ విజయవంతమైంది. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు పలు ప్రైవేట్ కళాశాలల్లో ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు తరగతులను బహిష్కరించారు. తమ సమస్యలు పరిష్కరించాలని అడిగినందుకు పోలీసులు విద్యార్థులపై దాడి చేసేలా వ్యవహరించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయ కులు వంశీకృష్ణ, మల్లికార్జున్, సాయి, గణేష్, ప్రశాంత్‌లున్నారు.

కుభీర్‌లో..

కుభీర్: ప్రభుత్వం విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏబీవీపీ మండల నాయకులు బొమ్మడి మల్లేష్ డిమాండ్ చేశారు. ఏబీవీపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, తపస్వీ, వివేకానంద డిగ్రీ కళాశాలలను మూసి వేయించారు. ఈ కార్యక్రమంలో శ్రీకర్, మల్లేష్, రమాకాంత్, నరేష్, శ్రీకాంత్, శ్రీకర్, అర్జున్, మల్లేష్, రవిలు పాల్గొన్నారు.

పునరుజ్జీవంతో ఖానాపూర్ సస్యశ్యామలం: ఎమ్మెల్యే రేఖానాయక్


జెండా ఊపి వాహనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఖానాపూర్: వ్యవసాయానికి సాగు నీటి కోసం ఇబ్బందులెదుర్కొన్న ఖానాపూర్, కడెం, పెంబి, దస్తూరాబాద్, జన్నారం, మండలాల్లోని సాగు భూములన్ని శ్రీరాంసాగర్ పునరుజ్జీవంతో సస్యశ్యామలం అవుతాయని ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీరాంసాగర్ పునరుజ్జీవం పథకాన్ని ప్రారంభించేందుకు పోచంపాడ్‌కు వస్తు న్న సందర్భంగా ఖానాపూర్ నుంచి భారి సంఖ్య లో టీఆర్ఎస్ కార్యకర్తలు తరలి వెళ్లారు, ఎమ్మెల్యే రేఖానాయక్ పార్టీ జెండాను ఊపి వాహనాలను ప్రారంభించారు. ఖానాపూర్ జడ్పీటీసీ సునీత, మార్కెట్ చైర్మన్ సక్కారాం శ్రీనివాస్, కడెం ఎంపీపీ,, సర్పంచ్ సత్యనారాయణ, ఇంద్రవెల్లి మాజీ ఎంపీపీ ఈశ్వరీ బాయి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బక్కశెట్టి కిషోర్, ప్రధాన కార్యదర్శి గొర్రె గంగాధర్, ఏఎంసీ డైరెక్టర్లు జన్నారపు శంకర్, గుగ్గిళ్ల సతీష్, అశోక్‌రావు, జిల్లా నాయకులు పుప్పాల గజేందర్, దాడిశెట్టి రాజారెడ్డి, గౌరివార్ రాజు, రాజగంగన్న, కథులాపురం శ్రీనివాస్, వెంకటప్పయ్య, గంగనర్సయ్య, షకీల్, నసీర్, ఇర్ఫాన్, తదితరులున్నారు.

విద్యార్థుల హాజరు శాతం పెంచాలి: డీఈవో


విద్యార్థులను ప్రశ్నిస్తున్న డీఈవో ప్రణీత

లోకేశ్వరం: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని ఉపాధ్యాయులు పెంచాలని డీఈవో ప్రణీత పేర్కొన్నారు. గురువారం మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలతో పాటు ప్రాథమిక పాఠశాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు ఉపాధ్యాయులకు పలు సూచనలిచ్చారు. విద్యార్థుల సామర్థ్యాలను ఆమె పరిశీలించారు. పిప్రి ప్రాథమిక పాఠశాల పని తీరును గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అలాగే జెడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ప్రశ్నలు వేసి సమాధానలు తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని ఆమె పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని సూచించారు. ఉన్నత పాఠశాలలో నాటిన మొక్కలను ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల హాజరు శాతంతో పాటు పలు రికార్డులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయుడు రాజలింగు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్లన్న, మేఘన, విఠల్‌రావులున్నారు.

రేపటి నుంచి బ్యాంకులకు వరుస సెలవులు

భైంసా: వరుస సెలవులతో శనివారం నుండి నాలుగు రోజుల పాటు బ్యాంకులకు సెలువులున్నాయి. ఖాతాదారులు శుక్రవారం రోజే తమ బ్యాంకు లావాదేవీలు నిర్వహించుకుంటే ప్రయోజనకరంగా ఉంటుంది. 12వ తేదీన రెండవ శనివారం, 13వ తేదీన ఆదివారం, 14వ తేదీన సోమవారం కృష్ణాష్టమి, 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం కారణంగా నాలుగు రోజుల పాటు బ్యాంకులు మూతపడనున్నాయి. బ్యాంకులకు వరుసగా నాలుగు రోజుల పాటు సెలవులున్న దృష్ట్యా ఏటీఎం కేంద్రాలలో నగదు నిల్వలను అందుబాటులో ఉంచాలని ఖాతాదారులు కోరుతున్నారు. గత కొంత కాలంగా సెలవు దినాలలో ఏటీఎం కేంద్రాలలో నగదు నిల్వలు అందు బాటులో ఉండకపోవడం మూలంగా ఖాతాదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యల పరిష్కారం కోసం గాను నాలుగు రోజుల పాటు ఏటీఎం కేంద్రాల్లో నగదు నిల్వలు ఉంచాలని ఖాతాదారులు కోరుతున్నారు.



థాయ్‌లాండ్‌లోని చియాంగ్ మాయ్ పట్టణానికి సమీపంలో ఉన్న అడవుల్లో ఓ ఏనుగుల సంరక్షణ కేంద్రం ఉంది. దాని పేరు 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'. అక్కడ చూస్తే.. ఓ వైపు ఏనుగులు.. ఫుట్‌బాల్‌తో బిజీగా ఆడుకుంటుంటాయి. ఇంకో వైపు గొప్ప కళాకారులకి మల్లే.. కాన్వాస్‌పై అందంగా బొమ్మలేస్తుంటాయి. మరోవైపు సందర్శకులను అంబారీపై కూర్చోపెట్టుకుని అరణ్య సోయగాల్ని చూపిస్తుంటాయి. జలకాలాడుతూ ఆనందించేవి కొన్నయితే.. భారీ దుంగలు మోస్తూ శ్రమించేవి ఇంకొన్ని.

ఎలిఫెంటాస్టిక్ ఆర్ట్

థాయ్‌లాండ్‌కు, ఏనుగులకు మధ్య ఎన్నో ఏళ్ల అనుబంధం! అందుకే థాయ్‌లాండ్ వాసులకు ఏనుగులంటే అమితమైన ప్రేమ. థాయ్‌లాండ్‌లో ఏనుగుల సంఖ్య కూడా ఎక్కువే. వాటి సంరక్షణ కోసం చియాంగ్ మాయ్‌లో 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' అనే ఓ సంరక్షణ కేంద్రం ఉంది. అందులో ఏనుగుల బాగోగులు చూడటంతో పాటు, వాటికి రకరకాల విద్యలు నేర్పిస్తారు. మేసా క్యాంప్‌లోని ఏనుగులు ఫుట్‌బాల్ ఆడతాయి, రన్నింగ్ రేసులో పాల్గొంటాయి. ముఖ్యంగా అందంగా బొమ్మలేస్తాయి. సందర్శకులను ప్రేమతో ఆశీర్వదిస్తాయి.



ఒకప్పటితో పోల్చితే థాయ్‌లాండ్‌లో ఏనుగులు సంఖ్య చాలా తగ్గిపోయింది. వాటి సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతోనే 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' ప్రారంభమైంది. అంతేకాదు వయసు అయిపోయిన, గాయపడిన ఏనుగులకు రక్షణ కల్పించాలన్నది కూడా ఈ క్యాంప్ ఉద్దేశం. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఈ సంరక్షణ కేంద్రానికి తమ వంతు సాయాన్ని అందిస్తున్నాయి. 'చూచార్ట్ కల్పిజిత్' అనే పర్యావరణవేత్త 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'ను స్థాపించాడు.



- మేసా క్యాంప్‌లో ఉండే దాదాపు ఓ పది ఏనుగులు బొమ్మలు వేయడంలో మంచి పట్టు సాధించాయి. కాన్వాసులపై అవి చకచకా బొమ్మలు గీసేస్తుంటాయ్.
- కళాకారులు వాటికి బొమ్మలు వేయడంతో శిక్షణ ఇస్తారు. వారి సూచనల ఆధారంగా కాన్వాసులపై అందమైన బొమ్మలు వేస్తుంటాయి. కొన్ని ఏనుగులు రంగుల్ని తొండంలో నింపుకుని కాన్వాస్‌పై చిమ్మేస్తాయి. అంతే ఓ 'ఆర్ట్' రెడీ అయిపోతుంది.
- అవి వేసిన చిత్రాలు దాదాపు 17 వేలు మొదలుకొని లక్ష రూపాయల వరకు ధర పలుకుతున్నాయి.
- ఏనుగులు వేసిన చిత్రాలతో అక్కడ 'ద ఎలిఫెంట్ ఆర్ట్ గ్యాలరీ'ని ఏర్పాటు చేశారు. దేశ, విదేశీ సందర్శకులను ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సందర్శకులు వారికి నచ్చిన పెయింటింగ్‌లు వీటితో వేయించుకునే సదుపాయం కూడా ఉంది.
- పెయింటింగ్స్ అమ్మగా వచ్చిన డబ్బులను, ఏనుగుల సంరక్షణ కోసమే వినియోగిస్తారు.
- ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగిస్తారు.
- ఏనుగులకు సౌకర్యవంతంగా ఉండే బ్రష్‌లను ప్రత్యేకంగా తయారు చేశారు.
- తొమ్మిది సంవత్సరాల క్రితం చైనాకు చెందిన కళాకారుడు మొదటగా వీటికి శిక్షణ ఇచ్చారు.

'మావటి' కోర్సు

సింహాలను కూడా భయపెట్టే ఏనుగులను.. చిన్న చిన్న సైగలతోనే కంట్రోల్ చేయడమంటే మాటలా? అది 'మావటి'కి మాత్రమే సాధ్యం. ఏనుగులను ఎలా అదుపులో పెట్టుకోవాలి? ఏనుగులకు ఏ వేళల్లో ఆహారం తినిపించాలి? ఎంత వరకు తినిపించాలి? వాటితో ఎలా కమ్యూనికేట్ కావాలి? ఏనుగులను ఎలా చూసుకోవాలి? మొదలైన ఎన్నో అంశాలు తెలుసుకోవాలంటే 'మేసా క్యాంప్'లో నేర్పించే 'బేసిక్ మాహౌట్ కోర్సు'లో చేరాల్సిందే.

జంతర్‌మంతర్

1. శఆయం ▶ ....
2. రుబవు ▶ ....
3. రువుత ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▶ ....
2. HROE ▶ ....
3. SWET ▶ ....

రంగులు వేయండి




మీకు తెలుసా?

ప్రపంచవ్యాప్తంగా ఎవరి ఫేస్‌బుక్ అకౌంట్ అయినా బ్లాక్ చేయచ్చు... కానీ మార్క్ జుకర్ బర్గ్ ఖాతా మాత్రం ఎవరూ బ్లాక్ చేయలేరు. కావాలంటే ప్రయత్నించి చూడండి.




ఔనా!

మన కనురెప్పలు కంటిగుడ్డుపై సులువుగా కదలాడేందుకు రోజూ కనీసం 5 నుంచి 10 ఔన్సుల ప్రత్యేకమైన ద్రవం ఉత్పత్తి అవుతుంది.



దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి



Peter Pan
Captain Hook
Never Land
Shadow
Fairy
Tinkerbell
Flying
Magic

L	Y	N	Y	L	G	H	R	T	V	Z
J	U	U	K	Q	N	Q	T	I	P	Z
C	W	V	O	W	I	H	D	N	J	R
K	A	O	F	A	Y	H	J	K	H	Z
X	W	P	D	Q	L	N	U	E	Y	O
W	A	W	T	A	F	J	Y	R	V	L
C	U	D	K	A	H	R	T	B	N	M
J	D	M	O	J	I	S	Q	E	R	D
S	T	E	M	A	G	N	V	L	M	D
H	V	W	F	V	X	E	H	L	I	W
M	A	G	I	C	R	T	U	O	X	M
A	Q	N	K	L	D	D	U	M	O	Q
O	U	N	A	P	R	E	T	E	P	K
V	N	N	E	O	B	K	C	M	P	G
L	D	A	M	H	O	X	F	E	T	E

చుక్కలు కలపండి



నవ్వుల్ నవ్వుల్



యాచకుడు : అమ్మా! కాస్త అన్నం ఉంటే పెట్టండి తల్లీ!
అక్షిత : వంట పూర్తి కాలేదు. తరువాత రా!
యాచకుడు : తల్లీ! నా మొబైల్ నెంబర్ నోట్ చేసుకో! వంట పూర్తి కాగానే ఒక్క మిస్డ్ కాల్ ఇవ్వమ్మా! క్షణాల్లో వచ్చేస్తాను.
అక్షిత : !!!!!!!!!!!!!!

జవాబులు

జంతర్‌మంతర్ : 1. ఆశయం 2. బరువు 3. తరువు
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW 2. HERO 3. WEST

What is 'BHARAT 22' ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. A 'PCR' can potentially help banks in credit assessment and pricing of credit as well as in making risk-based, dynamic and countercyclical provisioning. What is PCR?
a) Computer
b) Public Credit Registry (PCR)
c) Video Game d) Public Telephone
e) None of these
2. Consequent to the change in the Repo rate, the Marginal Standing Facility (MSF) rate stands adjusted to what per cent (August,2017) ?
a) 6.25 b) 3 c) 4 d) 9 e) 10
3. Consequent to the change in the Repo rate, the Reverse Repo rate under the LAF stands adjusted to _____ percent (August, 2017).
a) 5.75 b) 12 c) 14 d) 18 e) None of these
4. Repo rate under the Liquidity Adjustment Facility (LAF) is reduced by 25 basis points from 6.25 per cent to _____ per cent (August, 2017).
a) 3.5 b) 6.0 c) 9 d) 12 e) None of these
5. Cash Management Bills will have the generic character of which of the following ?
a) Cheques b) Treasury Bills
c) DDs d) Cash Certificates
e) Gift Cheques
6. The Reserve Bank of India, in consultati on with the Government of India, has iss ued eight tranches of Sovereign Gold Bo nds for a total value of how much till date?
a) Rs. 5400 crore b) Rs.1000 Crores
c) Rs.500 Crores d) Rs.100 Crores
e) None of these
7. It is recognised that declaration of a natural calamity is in the domain of the 'Sovereign'. Here 'sovereign' means what ?
a) Central / State Governments b) NGOs
c) Family Trusts d) Private Companies
e) None of these
8. Which banks names have been excluded from the Second Schedule to the Re serve Bank of India Act, 1934 recently?
a) State Bank of Bikaner and Jaipur, State Bank of Hyderabad,
b) State Bank of Mysore, State Bank of Patiala,
c) State Bank of Travancore
d) BharatiyaMahila Bank
e) All the above six banks
9. Bank Rate stands adjusted by 25 basis points from 6.50 percent to 6.25 percent with effect from which date ?
a) August 02, 2017 b) 15.8.2017
c) 24.7.17 d) 1.7.2017
e) None of these
10. Which categories come under 'priority sector' in banks?
a) Agriculture ; Micro, Small and Medium Enterprises (MSMEs)
b) Export Credit ; Education
c) Housing ; Social Infrastructure
d) Renewable Energy e) All the above
11. What is 'BHARAT 22' ? Give details ?
a) It is a new Exchange Traded Fund (ETF)
b) Bharat 22 consists of 22 stocks of CPSE's, PSB's & strategic holding of SUUTI
c) Bharat 22 is a well diversified portfolio with 6 sectors (Basic Materials, Energy, Finance, FMCG, Industrials & Utilities).
d) All the above e) None of these
12. What is the target under priority sector lending for Small and Marginal Farmers etc.?
a) 8% b) 12% c) 4% d) 15%
e) None of these
13. During the first financial year of operation, how much Export Credit will be sanctioned as loan per borrower to units having turnover of up to Rs. 100 crore for classification as priority sector?
a) Subject to a limit of up to Rs. 25 crore
b) Rs.50 Crores c) Rs.75 Crores
d) Rs.40 Crores e) None of these
14. Upto which amount, the Educational loans sanctioned to individualswill be eligible for priority sector lending?
a) upto Rs.10 lakh irrespective of the sanctioned amount
b) Rs.50 Lakhs c) Rs.40 Lakhs
d) Rs.25 Lakhs e) None of these
15. Government had decided to open six new DRTs at which places ?
a) Ernakulam (Kerala),
b) Bengaluru (Karnataka),

BANK PO/ CLERKS EXAM SPECIAL

c) Hyderabad (Telangana),
d) Dehradun (Uttarakhand), Chandigarh (UT) and Siliguri (West Bengal).
e) All the above
16. Bank loans up to a limit of Rs. 15 crore can be sanctioned to borrowers for which purposes?
a) Solar based power generators,
b) Biomass based power generators
c) Wind mills, micro-hydel plants and
d) For nonconventional energy based public utilities viz. street lighting systems, and remote village electrification.
e) All the above
17. Priority sector loans given to which of the following borrowers will be considered under Weaker Sections category?
a) Small and Marginal Farmers
b) Artisans, village and cottage industries where individual credit limits do not exceed? 1 lakh
c) Scheduled Castes and Scheduled Tribes
d) Distressed farmers indebted to non-institutional lenders
e) All the above
18. The term "all-inclusive interest" includes which of the following?
a) Interest (effective annual interest)
b) Processing fees c) Service charges
d) All the above e) None of these
19. What is currency of South African?
a) Pound Sterling b) Yuan
c) Rand d) Shilling e) Yen
20. Banks are allowed, at the time of sancti on of project loans, to sanction a 'stand-by credit facility' to fund unforseen pro ject cost overruns, if needed. Such 'stand by credit facilities' are sanctioned at the time of initial financial closure, but disbursed only when?
a) When there is a cost overrun.
b) When there are floods
c) When there is cyclone
d) When there is earthquake
e) None of these
21. At present in RBI, how many Dy. Governors are working?
a) N.S.Vishwanathan
b) Dr. Viral V. Acharya
c) Shri B.P.Kanungo
d) All the above three e) None of these
22. Hathkargha Samvardhan Sahayata Scheme under which Government of India assists whom?
a) Textile mill owners
b) Weavers by bearing 90% of the cost of new looms
c) Steel factories d) Zinc miners
e) Coal mines
23. Under MUDRA scheme, weavers can avail how much loan with no requirement for any security whatsoever?
a) Rs.20 Lakhs
b) Ranging from Rs. 50,000/- to Rs. 10 lakh
c) Rs.30 Lakhs d) Rs.40 lakhs
e) None of these
24. What is the prime objective of holding National Handloom Day (2017) in Guwahati?
a) Environment protection
b) To empower women and girls
c) Girls marriage d) Road transport
e) None of these
25. Weavers' Service Centres (WSCs) will henceforth serve as a one-stop centre for weavers, providing which services?
a) Banking, passport,
b) Insurance, PAN card, c) Voter ID
